అనునిత్యం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
ఆదివారం 25 జూన్ 2023



దేవాలయ భూముల వేలం పాట

నవతెలంగాణ-చిలుకూరు

దేవాలయ భూముల వేలం పాటలో వచ్చిన నగదును దేవాలయ అభివృద్ధికి వినియోగిస్తామని ఆలయ మేనేజర్ కే.మృత్యుంజయ శాస్త్రి అన్నారు. శనివారం మండలంలోని బేతవోలు గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆలయ భూముల వేలంపాట నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయానికి సంబంధించిన 22 ఎకరాల భూమిని వేలంపాట నిర్వహించగా బేతవోలు గ్రామానికి చెందిన వట్టికూటి నాగయ్య రూ.5.50లక్షలకు పాట పాడుకున్నారన్నారు.గతేడాది కంటే ఈ ఏడాది రూ.1.30 లక్షలు అదనంగా వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ ఎగ్గడి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తాళ్లూరు శ్రీనివాసరావు,ఎంపీటీసీలు నెమ్మాది సైదాబాబు, వట్టికూటి ధనమూర్తి,పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ అక్కినపల్లి జానకిరామాచారి పాల్గొన్నారు..

ప్రగతి నివేదన సభ స్థల ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి



పట్టణంలో ఈనెల 27న నిర్వహించనున్న ప్రగతినివేదన సభ స్థల ప్రాంగణాన్ని ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు తిరుమని యాదగిరి, మండల ఉపాధ్యక్షులు కందుకూరు లక్ష్మయ్య జిల్లా నాయకులు కల్లెట్లపల్లి శోభన్, నాయకులు మహేశ్వరం సందీప్‌నేత, ప్రవీణ్ లు పాల్గొన్నారు

అభివృద్ధి పనులతో... యువ కిశోరం దూకుడు



- ప్రజా సంక్షేమానికి పెద్దపీట
- సాగు నీటి సౌకర్యంతో చేతినిండా పని
- దళితబంధుతో ఆర్థిక స్వావలంభన
- గాదరి హ్యాట్రిక్ గ్యారెంటీ అంటున్న క్యాడర్



నవతెలంగాణ-తిరుమలగిరి

ఒకప్పుడు తిరుమలగిరి నియోజకవర్గం కరువు కాటకాలతో అల్లాడిన ప్రాంతం. కానీ నేడు ఈ ప్రాంతం నిండిన చెరువులు, గలగలా ప్రవహిస్తున్న కాలువలు, పచ్చని పైర్లతో చేతినిండా పనులతో కళకళలాడుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఈ ప్రాంతం నుండి శాసన సభ్యులుగా ఎన్నికైన గాదరి కిషోర్‌కుమార్ ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని శ్రమిస్తున్నారు. గడచిన పదేళ్ల కాలంలో నియోజవర్గంలోని ప్రతి గ్రామంలో రైతు వేదికలు, గ్రామ సచివాలయాలు, రోడ్లు, శ్మశాన వాటికలు తదితర నిర్మాణాలతో గ్రామాల రూపురేఖలు మారిపోయాయి. పెన్షన్లు, రైతు బంధు, రైతు బీమా, గొర్రెల పథకం, మత్య కార్మికుల కోసం ఉచిత చేపపిల్లల పంపిణీ, కళ్యాణ లక్ష్మి, షాదీముబారఖ్, కేసీఆర్ కిట్, ఆసరా పెన్షన్లు, దళితబంధు తదితర పథకాలతో పేదలు ఎంతో మంది లబ్దిపొందారు. ఇప్పటి వరకూ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.1955.71కోట్లు కేటాయించారు. సంక్షేమ పథకాల కోసం రూ. 3446.96కోట్లు కేటాయించారు. మొత్తంగా నియోజకవర్గంలో రూ.5402.67 కోట్ల రూపాయలు వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం ఖర్చు చేశారు. మరో మారు నియోజవర్గంలో హ్యాట్రిక్ గెలుపుతో మరింత అభివృద్ధి సాధించవచ్చని ఆ నియోజకవర్గ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

తుంగతుర్తి నియోజకవర్గంలో మూడవసారి బీఆర్ఎస్ అభ్యర్థిగా గాదరి కిశోర్ గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని నియోజకవర్గ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. ప్రతి గ్రామంలో ఏ చిన్న కార్యక్రమమైనా స్వయంగా ఎమ్మెల్యే కిషోర్ హాజరై కార్యకర్తలకు ప్రజలకు చేరువ కావడం గమనార్హం. అన్ని గ్రామాల సర్పంచులు,



ఎంపీటీసీలు జడ్పిటిసిలు, సింగిల్ విండో చైర్మన్లు, బీఆర్ఎస్ పార్టీ వారే కావడం దీనికి తోడు విపక్షాలలో గెలిచిన వారందరూ అభివద్ధి పనులు చూసి ఎమ్మెల్యే దగ్గరకు చేరడం, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మరోవైపు నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా వేల కోట్ల డబ్బులు వెచ్చించి అభివద్ధి పనులు పూర్తిచేసి తనకు తానే సాటి అని నిరూపించుకున్నాడు. గ్రామాల అభివద్ధికి పాల్పడుతున్న ఎమ్మెల్యే కషితో బీఆర్ఎస్ పార్టీ మునుపటికన్నా బలంగా తయారైందని ప్రజల్లో చర్చ. వివక్ష అభ్యర్థి ఎవరైనా మూడోసారి విజయం తమదేనని బిఆర్ఎస్ అధినాయకత్వం అంటుంది. సొంత పార్టీలో ఎలాంటి పోటీ లేకుండా జాగ్రత్తపడిన ఎమ్మెల్యే కిషోర్ సీఎం కేసీఆర్ కు దగ్గర కావడం, పార్టీ పరంగా మంచి పేరు ఉండడంతో ఎమ్మెల్యే మూడోసారి బరిలోకి దిగడానికి ఏ ఆటంకాలు లేకపోవడం గమనార్హం. అందుకే ఎమ్మెల్యే ఆత్మీయ సమావేశాలు భారీగా నిర్వహిస్తున్నారని సమావేశాలకు భారీగానే జనాలు రావడం, ఆదరించడం చూస్తుంటే దీంతో మూడోసారి గెలిచి యాట్రిక్ సాధించి తుంగతుర్తి గడ్డపై గులాబీ జెండా ఎగరవేస్తారు అని టిఆర్ఎస్ కార్యకర్తలు బలంగా చెబుతున్నారు.

అంగన్‌వాడీలను విస్మరిస్తున్న ప్రభుత్వాలు

- ఐసీడీఎస్ పరిరక్షణ కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి
- 10న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి
- అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు అంగన్‌వాడీలను పూర్తిగా విస్మరిస్తున్నాయని, ఐసీడీఎస్ పరిరక్షణకై అంగన్‌వాడీ ఉద్యోగులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పీ.జయలక్ష్మీ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్ల సమస్యలు పరిష్కారం కోరుతూ ఈనెల 16 న ఆదిలాబాద్ జిల్లాలో ప్రారంభమైన జీపుజాతా శనివారం నల్లగొండ జిల్లాకేంద్రానికి చేరుకుంది.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని యూటీఫ్ కార్యాలయంలో జరిగిన సభలో ఆమె మాట్లాడారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 9 ఏండ్లవుతున్నా ఈ కాలంలో అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా ఉద్యోగుల జీతాలు పెంచలేదని విమర్శించారు. 2018లో టీచర్లకు రూ.1500,హెల్పర్లకు రూ.750 ,మినీ వర్కర్లకు రూ.1250పెంచింది కానీ బడ్జెట్ నుండి ఐసీడీఎస్‌కు 40 శాతం నిధులు తగ్గించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని చెల్లించడం సాధ్యం కాదని చెబుతున్నాయని పేర్కొన్నారు. బడ్జెట్ తగ్గించడం వల్ల ఐసీడీఎస్ సేవలకు అంతరాయం కలుగుతుందని, పక్కా భవనాలు, పోషకాహారం, సెంటర్ హద్దెలు, మెస్‌చార్జీలు, ఖాళీ పోస్టులు తదితర సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్నాయని విమర్శించారు.అలాగే 2013లో 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీంవర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం, ఈఎస్ఐ, పెన్షన్, ఉద్యోగ భద్రత కల్పించాలని తీర్మానం చేసింది కాని ఇప్పటికి ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు.నూతన విద్యావిధానం పాలసీ ద్వారా ఐసీడీఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల పోరాడి సాధించుకున్న కార్మికుల చట్టాలను నాలుగు కోడ్‌లుగా తీసుకొచ్చిందని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జీపుజాతాల సందర్భంగా వచ్చిన సమస్యలపై సెక్టారు ప్రాజెక్టుల వారీగా సమావేశాలు జరుపుకొని సీడీపీఓలకు, టీడబ్ల్యూఓ అధికారులకు వినతిపత్రాలు ఇవ్వాలన్నారు. జూలై 10 కోరికల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ముందు అంగన్వాడీ ఉద్యోగులందరూ నల్లచీరలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ ముట్టడి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణచారి, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నర్సింహ, అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కె.విజయలక్ష్మీ, బి. పార్వతి, నాగమణి, ప్రమీల, రత్నకుమారి, ప్రకతాంబ,మణిరూప, ప్రమీల, వాణి తదితరులు పాల్గొన్నారు.







నూతన కమిటీ ఇదే..

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) నల్లగొండ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా తుమ్మల వీరారెడ్డి, అధ్యక్షులుగా నాగమణి, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. విజయలక్ష్మి,ప్రధాన కార్యదర్శిగా బి.పార్వతి, కోశాధికారి బి.రత్నకుమారి, సోషల్ మీడియా కన్వీనర్‌గా ప్రమీల, ఉపాధ్యక్షులుగా ప్రమీల, ప్రకతాంబ, సహాయ కార్యదర్శులుగా అంబటి మణెమ్మ, జాకటిజానమ్మ, కమిటీ సభ్యులుగా స్వరాజ్యం, నాగమణి ,సైదాబీ, రాధాబాయి, మణిరూప,వాణి మంతి, సుభాషిని, గౌరీ, చంద్రమ్మ,లక్ష్మి లుర్దుమేరీ, రషీధాబేగంలను ఎన్నుకున్నారు.

డబ్బుల మూట చోరీ

- రూ.60 లక్షలా 50 వేలు రికవరీ
- వివరాలను వెల్లడించిన ఏసీపీ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ -భువనగిరిరూరల్

రూ.60 లక్షలా 50 వేలుగల డబ్బుల మూటను దొంగిలించిన కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించి సొత్తును స్వాధీనం చేసుకున్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఏసీపీ వెంకటరెడ్డి వివరాలను వెల్లడించారు. బొమ్మలరామారం మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన ధరావత్ బిచ్చాలు నాయక్ ఇటీవల తన కుటుంబ అవసరాల కోసం భూమిని అమ్ముకున్నాడు. భూమిని అమ్మగా వచ్చిన డబ్బులు రూ. 60లక్షలా 50వేలలను ఒక గోనె సంచిలో పెట్టి తమ ఇంటిలోని బాత్రూం పైన ఉన్న సజ్జ పై దాచిపెట్టాడు. భూమి అమ్మగా డబ్బు వచ్చిన విషయం తెలిసిన అతని తమ్ముని కొడుకు ధరావత్ వినోద్ ఎలాగైనా దొంగిలించాలనుకున్నాడు. అవకాశం కోసం వేచి చూస్తున్నాడు. ఈనెల 22న బిచ్చాలు నాయక్ బాత్రూం రిపేర్ చేయించడానికి ఇద్దరు యువకులను పెట్టి పనులు అప్పగించాడు. బిచ్చాలు భార్య అండాలు వాళ్లతో పని చేయిస్తుండగా, బిచ్చాలు నాయక్, అతని బిడ్డ, అల్లుడు తమ పనుల కోసం బయటకు వెళ్లిపోయారు. అవకాశం కోసం ఎదురుచూస్తున్న వినోద్ ఇంట్లోకి వెళ్లి పని వాళ్లతో, తన పెద్దమ్మతో మాట్లాడుతూ డబ్బు మూట బాత్రూం పైన ఉన్న విషయం కనిపెట్టాడు. సుమారు 4.30 గంటల ప్రాంతంలో బాత్రూం పైకి ఎక్కి డబ్బు మూట దొంగిలించాడు. ఆ డబ్బుతో తన బండిపై తన అత్తగారి ఇంటికి పోచంపల్లి మండలం ఇంద్రియాల గ్రామానికి వెళ్లాడు. అక్కడ అతన బామ్మర్ది బానోతు విజయ్, అత్త బానోతు కౌసల్య సహాయంతో ఆ డబ్బు మూటను గుంతతీసి పాతిపెట్టాడు. అదే రాత్రి డబ్బు పోయిన విషయం గమనించిన బిచ్చాలు కుటుంబ సభ్యులు మర్నాడు ఉదయం బొమ్మల రామారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వెంటనే రూరల్ సీఐ బి సత్యనారాయణ , బొమ్మలరామారం పోలీసులు కలిసి ధరావత్ వినోద్‌ను అరెస్టు చేసి, అతని విచారించారు. నిందితుడి వద్ద నుండి రూ. 60 లక్షలా 50 వేలతో పాటు , సెల్‌ఫోన్, బైకును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. చాకచక్యంగా వ్యవహరించి సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీస్ సిబ్బందిని ఏసీపీ వెంకటరెడ్డి అభినందించారు. ఈ సమావేశంలో బొమ్మలరామారం ఎస్సై జి శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారుల ఉజ్వల భవిష్యత్తే ప్రభుత్వ ధ్యేయం

- బాలల హక్కుల కమిషన్ రాష్ట్ర సభ్యులు పానుగోటి అంజన్‌రావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



చిన్నారుల ఉజ్వల భవిష్యత్తే ప్రభుత్వ ధ్యేయమని బాలల హక్కుల కమిషన్ రాష్ట్ర సభ్యులు పానుగోటి అంజన్‌రావు తెలిపారు. జిల్లా కేంద్రంలో ఉన్న శిశుగృహ, బాలసదనంలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శిశుగృహలోని శిశువులకు, బాలసదనంలోని బాలికల సంరక్షణ నిమిత్తమై వర్షా కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను సూచిస్తూ ప్రభుత్వం నుండి వచ్చే ఆదేశాలను తప్పనిసరిగా పాటించవలసినదిగా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్ళే విధంగా అందరూ ప్రజలకు ప్రతి గ్రామం లో గ్రామ స్థాయి కమిటీల ద్వారా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. కృష్ణయ్య, ఈద భాస్కర్, వీ.లక్ష్మీ కిరణ్, జిల్లా సంక్షేమ అధికారి కేవీ. కృష్ణవేణి, కో-ఆర్డినేటర్ కుమారి, ఈ. హరిత, జిల్లా బాలల పరిరక్షణ విభాగ సిబ్బంది కే. గణేశ్, ఎన్.విద్య, సి.హెచ్. నరసింహా రావు, చైల్డ్ లైన్ సిబ్బంది బాలకిషన్, బాలసదనం, శిశు గృహ సిబ్బంది జయమ్మ, దుర్గ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో వేసుకున్న గుడిసెల కూల్చివేత

నవతెలంగాణ-నేరేడుచర్ల



నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధానరహదారిపై ఐదు నెలలుగా నేరేడుచర్ల నాలుగు రోడ్ల కూడలి వద్ద నిరుపేదలందరూ ప్రభుత్వ భూముల్లో ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని కోరుతూ నిరవధిక దీక్షలు చేపట్టారు. నేరేడుచర్ల నుండి జాన్ పాడు రోడ్డుకు అనుసంధానంగా ఉన్న బైపాస్ రోడ్డులో గల ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకొని ఉంటున్నారు.రెవెన్యూ యంత్రాంగం ఈ స్థలంలో గుడిసెలు వేసుకునే హక్కు లేదని గుడిసెలను వెంటనే ఖాళీ చేయాలని తెలియజేసిన వారు వినకపోవడంతో శనివారం ఉదయంపోలీస్, రెవెన్యూ యంత్రాంగం మున్సిపల్ సిబ్బందితో కలిసి జేసీబీలు,డోజర్లతో గుడిసెలను కూల్చివేశారు.గురు శు క్రవారాల్లో కురిసిన వర్షాల వల్ల గుడిసెలలో బస చేయడం లేదని, ఆక్రమించిన వారు లేకపోవడంతో అధికారులు వెంటనే పని ముగించారు. ఇండ్ల స్థలాలు, ఇండ్లు లేక అల్లాడుతున్న పేదవారికి ప్రభుత్వ స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.ఇంతటితోటే భూ పోరాటం ఆగదని వారు ఎన్ని సార్లు పడగొట్టిన మేము గుడిసెలు వేసుకుంటామని నిరుపేదల సంఘం సభ్యులు పేర్కొంటున్నారు.

నూతన సమీకృత కలెక్టరేట్ పనుల్లో వేగం పెంచాలి

- ఇంజనీర్ ఇన్ చీఫ్ గణపతిరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



నూతన సమీకృతకలెక్టరేట్ పనులను పది రోజుల్లో పూర్తి చేయాలని ఆర్అండ్‌బీ ఇంజనీర్ ఇన్ చీఫ్ గణపతిరెడ్డి సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు.శనివారం పట్టణంలోని కుడకుడలో నూతన సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణపనులను అదనపు కలెక్టర్ పాటిల్ హేమంతకేశవ్‌తో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంపౌండ్‌వాల్,రోడ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని,చుట్టూ గ్రీనరి ఏర్పాటు చేపట్టాలన్నారు. వాటర్ ఫౌంటేషన్ పనుల గురించి వాకబు చేశారు.ఎక్కువ సంఖ్యలో వర్కర్లను పెంచి అన్ని పనులను పది రోజుల్లో పూర్తి అయ్యేలా వేగవంతం చేయాలని, అలాగే పనులలో జాప్యం లేకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ నర్సింహనాయక్, ఈఈ యాకుబ్, కాంట్రాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన జడ్జి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ కోర్టు జడ్జి మహతి వైష్ణవి శనివారం పట్టణకేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను పరిశీలించారు. పాఠశాలలోని అన్ని తరగతి గదులను, వసతిగృహాలు, వంటశాల, వంట సామగ్రి నిల్వ ఉంచిన గదిని పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడారు. పాఠశాలలోని సౌకర్యాలు, ఆహారం, ఆరోగ్యం, విద్యాబోధన గురించి తెలుసుకున్నారు. జడ్జి వెంట ప్రిన్సిపాల్ సరోజనమ్మ ఎస్ఎంసీ చైర్మెన్ చింతల సాయిలు ఉన్నారు.

భారత్ బచావో సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ- భువనగిరి



జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నల్గొండ జిల్లాలో జరుగుతున్న భారత్ బచావో సదస్సును జయప్రదంచేయాలని ఐక్యవేదిక కన్వీనర్ బట్టు రామచంద్రయ్య కోరారు. శనివారం జిల్లాకేంద్రంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ దేశంలో నెలకొన్న మనువాద ఫాసిస్టు సందర్భంలో రాజ్యాంగం పరిరక్షణ కోసం లౌకిక, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి తక్షణ కర్తవ్యమన్నారు. మనువాద ఫాసిస్టు వ్యతిరేక రాజకీయ శక్తులు ఐక్యంగా మారి మత స్వేచ్ఛ, భావప్రకటన స్వేచ్ఛ కోసం, మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులకు వ్యతిరేకంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ కు వ్యతిరేకంగా ఉచిత విద్య ,వైద్యం కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాలని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా భారత్ బచావో సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీఎఫ్ జిల్లా కన్వీనర్ కాశపాక మహేష్, కో కన్వీనర్స్ రాసాల బాలస్వామి, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి జాని, శ్రీనివాసచారి, రాసాల కరుణాకర్, గొపె రాజయ్య, పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ

ఆదివారం 25 జూన్ 2023

తెలుగునాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మచ్చ సైదులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలుగునాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన మచ్చ సైదులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఎన్టీఆర్ భవన్‌లో తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్ అధ్యక్షతన తనను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినట్టు పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన కేంద్ర కమిటీ క్రమశిక్షణ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

జీపీ కార్మికుల భారీ ర్యాలీ..

నినాదాలతో హోరెత్తిన నల్లగొండ

- ప్రభుత్వం దిగిరాకపోతే జులై 6 నుండి నిరవధిక సమ్మె
- జేపీసీ హెచ్చరిక

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ సమ్మె నోటీస్ ఇచ్చినా స్పందించని నేపథ్యంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేపీసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో మేకల అభినవ్ స్టేడియం నుండి ఎన్జీ కాలేజీ వరకు నిరసన భారీ మహా ప్రదర్శనను నిర్వహించారు. ఈ మహా ప్రదర్శనకు జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ కార్మికులు వేలాదిగా తరలివచ్చారు. సమస్యలు పరిష్కరించాలనే నినాదంతో నల్లగొండ హోరెత్తింది. ఈ ప్రదర్శన ప్రారంభం సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేపీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యజ్ఞ నారాయణ, జిల్లా చైర్మెన్



సిహెచ్.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, అర్హత కలిగిన బిల్ కలెక్టర్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ప్రమాద బీమా, పీఎఫ్ ఈఎస్ఐ తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. అనేక సార్లు విన్నవించామని, అయినా చలనం లేదని దీంతో అన్ని కార్మిక సంఘాలు జేపీసీగా ఏర్పడి సమ్మె నోటీసులు అందజేసినట్లు పేర్కొన్నారు. అయినా ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేదని, ప్రభుత్వ స్పందించకుంటే కార్మికులు తమ సత్తా చాటుతారని హెచ్చరించారు. ప్రభుత్వం మీద మరింత ఒత్తిడి పెంచడం కోసం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో నిర్వహించిన మహాప్రదర్శన ఒక హెచ్చరిక మాత్రమేనని చెప్పారు. అప్పటికి దిగిరాకపోతే జులై 6న నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేపీసీ కన్వీనర్ ఆర్కే.నాయుడు, జేపీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక వినోద్‌కుమార్, సీఐటీయూ జిల్లా నాయకులు ఏర్పుల యాదయ్య, పోలే సత్యనారాయణ, పెంజర్ల సైదులు, బీ.దయానంద్, వీ. ముత్యాలు, జేపీసీ నాయకులు పి.అంజయ్య, ఎస్.నరసింహ, ఎండీ.జహీర్, పి.సర్వయ్య, వెంకన్న, జానయ్య, ఎల్లేష్, వైష్ణవి, యాదమ్మ, స్వప్న, యాదగిరి, నాగరాజు, వెంకట్‌రెడ్డి, ఎర్పుల సైదులు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలి

- ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరేష్

నవతెలంగాణ-హాలియా



ఈనెల 26న జరిగే చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్ పిలుపునిచ్చారు. శనివారం నాగార్జునసాగర్ డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రయివేట్, కార్పోరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని, నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్య అందించాలన్నారు. అదే విధంగ నియోజకవర్గంలో అనేక ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేస్తున్నారు. పాఠశాలల్లో యదేచ్ఛగా ఫీజులు వసూళ్లు చేస్తూ, తల్లిదండ్రులను పీడిస్తూ పాఠశాలలు నడుపుతున్నారని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా,మండల అధికారులు ఫీజులు నియంత్రించకపోతే పాఠశాలల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్, పండు, చందు, సాయి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జోజి కుటుంబానికి10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య

2014 సంవత్సరం నుండి నేటి వరకు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఉపాధి పనికి వెళ్లి పనిచేస్తున్న సందర్భంలో ఎర్రటి ఎండకు వడదెబ్బ తగిలి పనిచోటే గుండెపోటుతో మరణించిన నందిపాటి జ్యోజి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి భారీ ఐలయ్య డిమాండ్ చేశారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని తుంగపాడు గ్రామంలోని నందిపాటి జ్యోజి కుటుంబాన్ని పరామర్శించి ఆయనకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీలో పనిచేస్తున్న సందర్భంగా పనిచోట నీడ, నీరు లాంటి సౌకర్యాలు కల్పించకపోవడం మూలంగా అనేకమంది వ్యవసాయ కార్మికులు తీవ్రమైన ఎండలకు గురై పిట్టల్లా రాలిపోతున్నారని, అయినా ప్రభుత్వం వారిని రక్షించడం కోసం పనిచోట ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదని వెంటనే పనుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల కనీస వేతన జీవోను సవరించకపోవడం మూలంగా వేతనాలు పెరగలేదని, వెంటనే వేతన జీవోను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి 600 రూపాయలు ఇచ్చే విధంగా రెవెన్యూ సదస్సులు గ్రామాలలో నిర్వహించి అమలయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మిర్యాలగూడ మండల అధ్యక్షులు కందుకూరి రమేష్ బాబు, కార్యదర్శి పిల్లుట్ల సైదులు, గ్రామ అధ్యక్షులు బొడ్డుపల్లి అప్పయ్య, కార్యదర్శి కె.మంగమ్మ, సంఘ నాయకులు కాకులారపు శరపరెడ్డి, మేతరి నాగరాజు, మచ్చ చిన్న సైదులు, జి.రవి, ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ కూల్చిన వారిపై చర్య తీసుకోవాలని ధర్నా

నవతెలంగాణ-మర్రిగూడ




రాత్రికి రాత్రే బస్టాండ్ కూల్చివేసిన సంఘటన మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని130 సర్వే నెంబర్‌లో గల గత 80 సంవత్సరాల క్రితం నిర్మించిన బస్టాండ్‌ను శుక్రవారం రాత్రి 1:30 నిమిషాల సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు జేసీబీతో కూల్చివేసారని పేర్కొన్నారు. బస్టాండ్ కూల్చివేసిన నిందితులపై కఠిన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు శనివారం ఉదయం పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలు రోడ్డుపై నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం నెలకొన్నది. ఎస్సై రంగారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని నిందితులను గుర్తించి చర్యలు చేపడతానని హామీ ఇచ్చి ధర్నా విరమింపజేశారు. గతంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆటంకం కలిగించిన లెంకలపల్లి గ్రామానికి చెందిన బిజ్జాల మల్లేశం, గుంటోజు సద్గుణచారి తమ స్థలానికి అడ్డుగా ఉందనే నేపంతోనే బస్టాండ్ కూల్చివేతకు పూనుకున్నట్లు గ్రామస్తులు అనుమానిస్తున్నారు. ధర్నా అనంతరం నిందితులపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో పిటిషన్ ఇచ్చినట్లు ఎస్సై రంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద గౌడ్, అయితగోని పాపయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అయితగోని వెంకటయ్య, మాజీ సర్పంచ్ ఏర్పుల యాదయ్య, ఎంపీటీసీ ఏర్పుల శ్రీశైలం, ఏర్పుల సంజీవ, ఏర్పుల మల్లయ్య, ఏర్పుల యాదయ్య, చాపల మల్లయ్య, ఏర్పుల వెంకన్న, కల్మర ఎల్లయ్య, మానుపాటి అంజయ్య, మానుపాటి ముత్తయ్య, కాటగోని నరేష్, పల్లె వెంకటయ్య, ఏర్పుల శేఖర్, పోలే మల్లయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమణ..

- తమను దూరం పెడుతున్నారంటూ అధ్యాపకుల ఆవేదన

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్


TELANGANA STATE BOARD OF INTERMEDIATE EDUCATION:
VIDYA BHAVAN:: NAMPALLY :: HYDERABAD

GJCLA TS -475

ఇంటర్మీడియట్ సప్లమెంటరీ మూల్యాంకనంలో నిబంధనలను అతిక్రమించారంటూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలా రెగ్యులర్ అధ్యాపకులు ఆరోపిస్తున్నారు. మూల్యాంకనానికి ఎందుకు దూరం పెడుతున్నారో చెప్పాలంటూ ప్రశ్నిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల మూల్యాంకనం ఈనెల 21న ప్రారంభమైంది. బోర్డు నిబంధనలను అతిక్రమించి డిఐఈఓ నడుచుకుంటున్నాడని అధ్యాపకులు ఆరోపిస్తున్నారు. బోర్డు నిబంధనల ప్రకారం రెగ్యులర్ అధ్యాపకులకు మూల్యాంక బాధ్యతలను అప్పగించిన అనంతరం ఇంకా అప్పటికి సరిపడా అధ్యాపకులు లేనట్లయితే మోడల్ స్కూల్, గురుకుల పాఠశాలల, కళాశాలల అధ్యాపకులకు విధులు కేటాయించాల్సి ఉంది. కానీ నల్లగొండ జిల్లాలో సప్లమెంటరీ పరీక్షల మూల్యాంకానికి ఇవేవీ నిబంధనలు వర్తించడం లేదు. డిఐఈఓ దస్రు నాయక్ ప్రభుత్వ కళాశాల రెగ్యులర్ అధ్యాపకులకు 50 శాతం, మోడల్, గురుకుల అధ్యాపకులకు 50 శాతం విధులను కేటాయించారు. ఈ విధంగా కేటాయించడం పట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల రెగ్యులర్ అధ్యాపకులు వ్యతిరేకిస్తున్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 50 మందికిపైగా అధ్యాపకులు డిఐఈఓ దస్రునాయక్‌ను కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే అధ్యాపకులకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి అనంతరం ఇతర అధ్యాపకులకు విధులను కేటాయించాలని కోరారు. డిఐఈఓ నుండి సరైన సమాధానం రాకపోవడంతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ మూల్యాంకనంలో అక్రమాలు జరుగుతున్నాయని, క్యాంప్ ముఖ్య నిర్వాహకులైన ప్రభుత్వ జూనియర్ లక్చరర్ల సంఘం, మోడల్ స్కూల్ సంఘ నాయకులు, క్యాంప్ అధికారులతో లాబీయింగ్ చేస్తూ బోర్డు నియమ నిబంధనలకు వ్యతిరేకంగా డిఐఈఓ మూల్యాంకనం చేయిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఈ మధ్యకాలంలోనే రెగ్యులర్ చేసిన అధ్యాపకుల మీద కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని, ఇది తగదని పేర్కొన్నారు. వీటిఅన్నిటి వెనక హైదరాబాదులో ఉన్న ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘ జీజేఎల్ఏ కీలక నేత కనుసన్నలలో క్యాంపు నిర్వహిస్తున్నారని, కమిషనర్ ఆదేశాలను సైతం లెక్కచేయకుండా క్యాంపు డ్యూటీలలో అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి పనిచేస్తున్న ప్రభుత్వ రెగ్యులర్ అధ్యాపకులను పక్కకు నెట్టి మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల వద్ద డబ్బులు తీసుకొని వాళ్ల కోరుకున్న డ్యూటీలను కట్టబెడుతున్నారని తెలిపారు. విషయంపై విద్యాశాఖ కమిషనర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ (సిఓఈ) చొరవ తీసుకొని క్యాంపు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏమి చేయలేం.. అది అంతే...

దస్రు నాయక్ (డీఐఈఓ నల్లగొండ)

పైనుండి ఆర్డర్ ఉంది. మనమేమీ చేయలేం. అందరినీ కలుపుకొని పోవాలి. నిబంధన ప్రకారమే నడుచుకుంటున్న. వీళ్లు రెగ్యులర్ అయింది మొన్ననే. అంతా వారికే కావాలని అంటున్నారు. అది కరెక్ట్ కాదు. జీవో ఉన్న.. ఏది ఉన్న ఏమి చేయలేం. అది అంతే.

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

- నల్లగొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి రఘుపతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు వారికి రావాల్సిన అన్ని బెనిఫిట్ల కోసం నిరంతరం కృషి చేస్తామని బార్ అసోసియేషన్ నల్లగొండ అధ్యక్షులు నేతి రఘుపతి అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని లయన్స్ భవన్‌లో జరిగిన ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అమెండ్మెంట్ ఆఫ్ 41 ఏ సీఆర్పీసీ తోపాటు అడ్వకేట్లకు సంబంధించి ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలన్నారు. ప్రతి అడ్వకేట్‌కు హెల్త్ ఇన్సూరెన్స్ స్కీంను రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు పెంచాలని, జూనియర్ అడ్వకేట్లకు ప్రతినెల రూ. 5 వేల స్టైఫండ్ ఇవ్వాలన్నారు. అదేవిధంగా డెత్ క్లైమ్ రూ.4 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. వీటన్నింటిపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి అడ్వకేట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తామన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అయినా అడ్వకేట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. వివిధ సమస్యలు, అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాలోని అన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీ. అశోక్, కె. శ్రీనివాస్‌రెడ్డి, రామ్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఉమామహేశ్వర్, కుమారస్వామి, ఏ.లాలయ్య, ఎం.ప్రవీణ్ కుమార్, డి.యాదగిరి, ఈ. కామేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల కోసం వస్తే బీఆర్ఎస్ నాయకులను నిలదీయండి

- గిరిజన చైతన్య పాదయాత్రలో జైవీర్‌రెడ్డి

నవతెలంగాణ-త్రిపురారం

ఓట్ల కోసం బీఆర్ఎస్ నాయకులు వస్తే నిలదీయండని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జైవీర్‌రెడ్డి అన్నారు. గిరిజన చైతన్య పాదయాత్ర త్రిపురారం మండలంలో 3 వరోజు శనివారం ముగిసింది. పెద్దపూర త్రిపురారం మండలం రాజేందర్‌నగర్, బుడ్డి తండా, అల్వాల్ పాడు, సత్యం పాడు తండా, నడిమి తండా, వస్రాంతండా గుడితండా, దుబ్బతండా, చౌళ్ల తండా మీదుగా పాదయాత్ర కొనసాగి మాటూరులో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తండాల్లో జానారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నపుడుడే గిరిజన ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయి. బీఆర్ఎస్ పాలనలో పేదలకు, గిరిజనులకు బడుగు బలహీన వర్గాలకు ఏమి చేయలేకపోయారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, జడ్పీటీసీ భారతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, ఎంపీపీ అనుముల పాండమ్మ, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి

- ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ సుచరిత

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఏ జాతీయ కమిటీ పిలుపు మేరకు గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి తమ వంతుగా నిరంతరం కృషి చేస్తామని ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ సుచరిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆవో గమో చలావో పేరుతో ఐఎంఏ జిల్లా వ్యాప్తంగా ప్రతి పల్లెకు వెళ్లే విధంగా కార్యక్రమం రూపొందించిందన్నారు. 2004లోనే జాతీయస్థాయిలో గుజరాత్‌లో ప్రారంభమైన ఈ కార్యక్రమం కొన్ని అవంతరాల వల్ల ఆగిపోయిందని, జూన్ 25వ తేదీన తిరిగి పునః ప్రారంభం కానుందన్నారు. అందులో భాగంగా నల్లగొండ జిల్లాలో జిల్లా కేంద్రానికి చెందిన 17 మంది డాక్టర్లు 19 గ్రామాలను అడాప్ట్ చేసుకొని అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణయే కాకుండా జన జీవనంలో మార్పు తెచ్చేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువత, గ్రామ ప్రజల సహకారంతో గ్రామాల్లో యువతను వలంటీర్లుగా రిక్రూట్ చేసుకుని ముందుకు సాగుతామన్నారు. ఈ సమావేశంలో నల్లగొండ జోన్ 3 వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏసిహెచ్. పుల్లారావు, ఐఎంఏ జిల్లా సెక్రెటరీ గౌరీ శ్రీ, డాక్టర్లు రాజేశ్వరి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకోవాలి

నవతెలంగాణ-చండూర్



రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చేనేత జౌళిశాఖ జిల్లా ఏడీ ద్వారక్ అన్నారు. శనివారం చండూర్‌లో నిర్వహించిన చేనేత కార్మికులకు అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న నేతన్నకు చేయూత, చేనేత మిత్ర, నేతన్న భీమా, చేనేత క్లస్టర్, పావలావడ్డీ, క్యాష్ క్రెడిట్, జియో టాగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రాయితీ పరికరాలు కావలసిన కార్మికులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డీడీ జీ. నాగలత, ఏడీ బిచప్ప, డీవో జాజుల రంజిత్, వీడిఓ గోపాల్, సీడీఈ మీనాక్షీ, సహకార సంఘం అధ్యక్ష కార్యదర్శులు జూలూరు శ్రీనివాసులు, కర్నాటి శ్రీనివాసులు, కోశాధికారి రావిరాల ఓంకారం, డైరెక్టర్ చిట్టిపోలు వెంకటేశం, పున్న బిక్షమయ్య, కర్నాటి సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాఫర్ మృతి సీపీఐ(ఎం)కి తీరనిలోటు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



జాఫర్ మృతి సీపీఐ(ఎం)కి తీరనిలోటని ఆ పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు అన్నారు. నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు జాఫర్(60) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. జాఫర్ మృతి పట్ల సీపీఐ(ఎం) మండల కమిటీ తరపున శనివారం సంతాపం తెలియజేసి వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు మాట్లాడుతూ జాఫర్ కొన్ని సంవత్సరాల నుంచి పార్టీలో ఉంటూ ప్రజలతో మమేకమయ్యేవారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన కుటుంబానికి సీపీఐ(ఎం) అండదండలు ఎప్పటికీ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కల్లూరు యాదగిరి, మండల మాజీ కార్యదర్శి గాలి నరసింహ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న, టౌన్ కార్యదర్శి ఆమనగంటి ఐలయ్య, మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రావణ్, దండు రవి, మంద గోపాలు, మాజీ కోఆప్షన్ మహమూద్ అలీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహా ప్రదర్శనకు తరలిన జీపీ కార్మికులు



నవతెలంగాణ-నాంపల్లి

నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు, ఎంప్లాయిస్ యూనియన్ జేపీసీ ఆధ్వర్యంలో మేకల అభినవ్ స్టేడియం నుండి ఎన్జీ కాలేజీ వరకు శనివారం జరిగే మహా ప్రదర్శనకు నాంపల్లి మండలంలోని అన్ని గ్రామపంచాయతీల కార్మికులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, కార్మికులు వైష్ణవి, గాదెపాక మరియమ్మ, ఎదుళ్ళ పార్వతమ్మ, వంగూరి ఈరమ్మ, వెంకటయ్య దామేర లక్ష్మయ్య, గౌరారం సాలమ్మ, గణేష్, పగిళ్ల నరేష్, రవితేజ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండల నాయి బ్రాహ్మణ సభ్యుడు పగిడిపాల లవయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ శనివారం పాల లావయ్యను పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా గిరిధర్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులూ తన కుటుంబ సభ్యులు అని వారికి ఏ కష్టం వచ్చినా వారికి తాను ఉన్నానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జంపాల సత్యనారాయణ, కృష్ణమూర్తి, విష్ణు, వీరయ్య, నరసింహ, సైదులు పాండు, నాయి బ్రాహ్మణ పట్టణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు వివరాలు అందజేయాలి

నవతెలంగాణ-కేతపల్లి

ఈనెల 18 వరకు కొత్తగా భూమి పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చి ఇప్పటివరకు రైతుబంధు పథకం ద్వారా లబ్ధి పొందని రైతు తమ రైతుబంధు వివరాలు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని కేతపల్లి మండల వ్యవసాయ అధికారి బీ.పురుషోత్తం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు రైతుబంధు లబ్ధి పొందుతున్న రైతులు మరల వివరాలు ఇవ్వవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ జూలై 02 అని తెలిపారు. దరఖాస్తుదారులు కొత్తగా పాసుబుక్ వచ్చిన రైతులు భూమి పాసుబుక్ జిరాక్స్ కాపీ, ఆధార కార్డు జిరాక్స్ కాపీ, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ కాపీ ఇవ్వాలని పేర్కొన్నారు.

అలవెన్స్ పెంపు పట్ల హర్షం

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ప్రభుత్వం వికలాంగ ఉద్యోగ ఉపాధ్యాయుల అలవెన్స్‌ను పెంచుతూ జీవో విడుదల చేయడం పట్ల వికలాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపకులు మురళి వెంకటేశ్వర్లు, గుండ్ర రాములు స్థానికంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగ ఉద్యోగ ఉపాధ్యాయులకు అలవెన్స్ పెంపుతో పాటు రీడర్ అలవెన్స్ పెంపు జీవో కూడా విడుదల చేయాలని కోరారు. పాఠశాలలో విద్యార్థులు నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయులను నియమించాలన్నారు. ఏడు సిఎల్‌లు అదనంగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సునీల్, ప్రేమ్ కుమార్, సతీష్, కిష్టయ్య, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాగులు, మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-చండూరు



గట్టుపల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ప్లాన్స్ గట్టుపల ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్, నోటు పుస్తకాలను విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షులు కాసుల వెంకటేశం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎక్కడైనా నిలదొక్కకోగలరని, ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా గట్టుప్పల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రోత్సహించేందుకు స్కూల్ బ్యాగ్స్ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమారి ఇడం రోజా, లయన్స్ క్లబ్ ఎక్స్ జోన్ చైర్మెన్ గోశిక కరుణాకర్, లైన్స్ క్లబ్ ఆఫ్ గట్టుపల అధ్యక్షుడు ఇడం కైలాసం, కార్యదర్శి భిమగాని జంగయ్య, ఎస్ఎంసీ చైర్మెన్ జంగయ్య, పగిళ్ల శంకరయ్య, బిమగాని మల్లేశం, డాక్టర్ నార్సిప్మా, డాక్టర్ సాయులు, ఖలీల్, హెచ్ఎంలు యాదయ్య, లింగస్వామి పాల్గొన్నారు.

'ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటా'



నవతెలంగాణ-చండూర్

మునుగోడు నియోజకవర్గంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటానని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లమల కృష్ణారెడ్డి అన్నారు. శనివారం చండూర్ మున్సిపల్ కేంద్రంకి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త దోటీ అంజయ్యయాదవ్ దశదిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అంజయ్య కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్‌సాగర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ఇరిగి శంకర్, వంగూరి యాదయ్యయాదవ్, కల్లెట్ల మారయ్య సాగర్, కర్నాటి శ్రీనివాస్, మల్లుర్కర్ దేవా, సంగెపు సురేష్, జావిద్, నక్కపోతు సురేష్, ఆవుల అశోక్, జన్ను, ఇడికుడ నరేందర్, సాదక్, వర్కాల యాదయ్య, సర్వేశ్‌చారి, చొప్పరి రాజు, ఇటుక శ్రవణ్, దోటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరెడ్డి లింగారెడ్డి స్మారక ప్రోత్సాహకం

నవతెలంగాణ-మాడుగులపల్లి



మండలంలోని ఇందుగుల గ్రామంలో దివంగత ముదిరెడ్డి లింగారెడ్డి స్మారకార్థం శనివారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా జెడ్పి హై స్కూల్‌లో చదువుకుంటున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్స్ పంపిణీ చేయడంతోపాటు గత సంవత్సరం ప్రకటించిన విధంగా టెన్త్ క్లాస్ అత్యధిక మార్కులు సారించిన వారికి నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కన్నయ్య మాట్లాడుతూ ఈ సేవలను ప్రతి విద్యార్థి ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలు చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి లింగారెడ్డి కుమారులు ముదిరెడ్డి రాంరెడ్డి దంపతులు, సర్పంచ్ ఎర్ర కన్నయ్య ప్రధానోపాధ్యాయులు కర్ణాకర్‌రెడ్డి, వెంకటయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ-డిండి

ఈనెల 26, 27, 28 తేదీల్లో బోడుప్పల్‌లో నిర్వహించే ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక, సైద్ధాంతిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్‌కుమార్ పిలుపునిచ్చారు. శిక్షణ తరగతులకు సబంబంధించిన కరపత్రాలను ఆయన శనివారం డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విడుదల చేసి మాట్లాడారు. విద్యార్థులను చైతన్య పరచడం కోసం ఈనెల మూడు రోజులపాటు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్లో రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక, సైదాంతిక, రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్, ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శివశంకర్, రాకేష్, మౌనిక, స్పందన, దుర్గ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు పుల్కరం కొండయ్య మృతి

చండూర్ : మున్సిపల్ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పుల్కరం కొండయ్య (67) శుక్రవారం మృతి చెందారు. ఆయన కొంతకాలంగా కమ్యూనిస్టుగా సీపీఐలో ఉన్నారు. ప్రస్తుతం రైతుబంధు మండల కమిటీ సభ్యులుగా పనిచేస్తున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్ కోడి వెంకన్న, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, మండల కార్యదర్శి నలపరాజు సతీష్, దోటి యాదయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, గుర్రం వెంకటరెడ్డి, బీఆర్ స్ పార్టీ నేతలు తదితరులు ఆయనకు నివాళులర్పించారు.



పాలకేంద్రం చైర్మెన్‌గా చల్లా వేణుధర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

నవతెలంగాణ-అర్వపల్లి

తిమ్మాపురం పాలకేంద్రం చైర్మెన్‌గా చల్లా వేణుధర్‌రెడ్డిని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నిక వైస్‌ఎంపీపీ మారిపెద్ది భవాని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆయన పాలసంఘం చైర్మెన్‌గా ఐదోసారి ఎన్నికయ్యారు.అనంతరం బీఆర్‌ఎస్ నాయకులు మారుపెద్ది శ్రీనివాస్‌గౌడ్ పాలకేంద్రం నూతన చైర్మెన్ వేణుధర్‌రెడ్డిని,డైరెక్టర్లను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కందుల దశరథరామారావు, పార్టీ యూత్ అధ్యక్షులు జీడి మహేష్, నాయకులు,కందుల చిన్నతిరుమలరావు,కొణతం కర్నాకర్‌రెడ్డి, మంగదొడ్లమల్లయ్య, దాల్వాయి సదానందరావు,కొడబోయిననర్సయ్య, బూర్గుల వెంకన్న,జ్యోతుల కాంతారావు,బొడ్డు భిక్షం పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం, శారీరక మానసికోల్లాసం పెంపొందింపు

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

గ్రామాలలో క్రీడల ద్వారా ప్రజలలో స్నేహభావం ఏర్పడడంతో పాటు,శారీరక మానసికోల్లాసం ఏర్పడుతుందని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి,జెడ్పీటీసీ జీడిభిక్షం అన్నారు.సూర్యాపేట మండలపరిధిలోని గ్రామాల్లో గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి సొంత నిధులతో సూర్యాపేట నియోజక వర్గవ్యాప్తంగా నిర్వహిస్తున్న జగదీషన్న కప్ క్రీడాపోటీలకు గ్రామీణ యువతీ యువకుల నుండి పెద్ద ఎత్తున స్పందన లభిస్తుందన్నారు. గ్రామాలలో ఇప్పటికే ప్రారంభమైన కబడ్డీ, కోకో, వాలీబాల్ , క్రికెట్ వంటి క్రీడల్లో యువతీ, యువకులు సత్తా చాటుతున్నారన్నారు.మంత్రి జగదీశ్‌రెడ్డి తనయుడు వేమన్‌రెడ్డి రెండు రోజులుగా నియోజకవర్గంగా తిరుగుతూ క్రీడా పోటీలను పర్యవేక్షిస్తున్నారన్నారు..అక్కడక్కడ తాను కూడా క్రీడల్లో పాల్గొంటూ క్రీడాకారులను ఉత్సాహపరుస్తున్నారని తెలిపారు.మంత్రి జగదీశ్‌రెడ్డి వ్యక్తిగత సహాయకులు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గంలోని సూర్యాపేటరూరల్ మండలాల్లోని గ్రామాలతో పాటు,ఆత్మకూర్‌ఎస్, పెన్‌పహాడ్, చివ్వెంల,సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 48 వార్డులలో క్రీడాపోటీలు కొనసాగుతున్నా యన్నారు. వేలాదిగా యువతీ యువకులు మహిళలు క్రీడలలో పోటీ పడుతున్నారని తెలి పారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువత,బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.





ఫొటోగ్రాఫర్ వాస శ్రీనివాస్‌కు అంతర్జాతీయ అవార్డు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని చెట్లముకుందాపురం గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ వాస శ్రీనివాస్‌కు కేరళలో జరిగిన హుస్సేన్‌ఖాన్ అంతర్జాతీయ వర్క్‌షాప్‌లో అవార్డు పొందినట్టు ప్రకటించారు. కేరళలో ఈ నెల 18 నుండి మూడురోజుల పాటు జరిగిన హుస్సేన్‌ఖాన్ అంతర్జాతీయ వర్క్‌షాప్‌లో ఖతఖళి, కేరళ, కల్చరల్ బ్యాకు వాటర్ పై తీసిన ఫొటోలలో వాస శ్రీనివాస్ తీసిన ఫొటో ఎంపిక చేయడం జరిగిందని వర్క్‌షాప్ నిర్వాహకులు, ప్రముఖ ఫొటోగ్రఫర్ హుస్సేన్‌ఖాన్ తెలిపారు.కాగా ఈ స్పాట్ కాంపిటీషన్‌లో వివిధ రాష్ట్రాల నుండి 33. మంది ప్రముఖ ఫొటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.ఈ అవార్డు మాత్రమే కాక వాస శ్రీనివాస్ గతంలో అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులు పొందుకున్నారు.ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్స్ అసోషియషన్ జిల్లా సభ్యులు, స్నేహితులు, కుటుంబసభ్యులు శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.

పంచాయతీఅధికారికి మంత్రి సన్మానం

నాగారం: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీఓ అధికారి పనిచేస్తున్న దారా శ్రీనివాస్‌ను సాహిత్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పట్టు వస్త్రాలు, ప్రశంసాపత్రం, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిబద్ధతో కూడిన పనిని చేయడంతో గుర్తింపు వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్,కలెక్టర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలో 26 నుండి రైతుబంధు సాయం అందజేత

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రస్తుత వానాకాలం 2023-24 సీజన్‌కు సంబంధించి రైతులకు ఈ నెల 26 నుండి రైతుబంధు సాయం అందించనున్నట్టు కలెక్టర్ ఎస్.వెంకట్రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో రైతుబంధు పథకం ద్వారా 2,89,172 మంది రైతులకు రూ.317.28 కోట్లు నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. జిల్లాలో కొత్తగా పాస్ పుస్తకాలు తేదీ: 18 జూన్ 2023 వరకు వచ్చిన రైతులు అలాగే ఆన్‌లైన్ ధరణిలో డీఎస్ అయిన వారు, ఒక్కసారి కూడా రైతుబంధుకు దరఖాస్తు చేసుకోని వారు వెంటనే ఏఈఓలకు దరఖాస్తులను అంద జేయాలన్నారు. రైతుబంధులో ఏమైనా సమస్యలు ఉంటే మండల వ్యవసాయ శాఖ అధికారిని సంప్రదించాలని సూచించారు.




మైనార్టీలకు అండగా కాంగ్రెస్ : ఆర్డీఆర్

- కాంగ్రెస్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులుగా షేక్ గౌస్

నవతెలంగాణ-సూర్యాపేట

ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.శనివారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షులుగా షేక్‌గౌస్‌కు నియామకపత్రం అందజేశారు.ముస్లిం మైనారిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నాలుగు శాతం రిజర్వేషన్లు కలిపించిందని తెలిపారు.సీఎం కేసీఆర్ ముస్లిములకు12 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేసిందని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు.ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ తనను నియమించిన దామోదర్‌రెడ్డికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో దామోదర్ రెడ్డి విజయం కోసం ముస్లిం మైనారిటీలు కృషి చేస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొప్పుల వేణా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అంజద్‌అలీ,వక్ఫ్ బోర్డ్ మాజీ ఉమ్మడి నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు అబూబకర్ సిద్ధిక్,బషీర్ తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

3

ఆదివారం 25 జూన్ 2023

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- జీపీ వర్కర్స్,ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం కలెక్టరేట్ ఎదుట వందలాది మంది గ్రామ పంచాయితీ కార్మికులతో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికుల వేతనాలు పెంచాలని, కేటగిరీ వైజ్‌గా జీతాలు ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.ప్రమాద బీమా రూ.50లక్షలు ఇవ్వాలని, అందరికి గుర్తింపుకార్డులు ఇవ్వాలని కోరారు. ఏడాదికి రెండు జతల బట్టలు, చెప్పులు, కొబ్బరినూనె ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజకీయ వేధింపులు ఆపాలని కోరుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇచ్చారన్నారు. ఈ డిమాండ్స్ పరిష్కారం చేయకపోతే సమ్మెకు కూడా వెళ్తామని చెప్పినా ముఖ్యమంత్రి పెడ చెవిన పెట్టారని, తప్పని పరిస్థితుల్లో జూలై 5 నాటికి చర్చలకు పిలిచి పరిష్కారం చూపకపోతే జూలై 6వ తేదీ నుండి జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెకు వెళ్తారని



హెచ్చరించారు.మున్సిపల్ ఇతర ఉద్యోగులకు జీతాలు పెంచి కంటి తుడుపుచర్యగా రూ.వెయ్యి ఇస్తామని చెప్పడం అన్యాయమన్నారు.అనంతరం జేఏసీ నాయకులు అదనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్ పాటిల్‌కు సమ్మె నోటీస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ, ధనియాకుల శ్రీనివాస్, మేళ్లచెర్వు సైదులు, నాగరాజు, లింగయ్య, ముత్తయ్య, పద్మ, పవన్, ప్రసాద్,రవి,కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, బీఎస్పీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

- ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ ఈనెల 26న కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్టు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ తెలిపారు.శనివారం పట్టణంలోని పలు ప్రభుత్వ వసతిగృహాల్లో సమావేశాలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు.విద్యా సంవత్సరం ప్రారంభమై 12 రోజులవుతున్నా ఇప్పటివరకు ప్రభుత్వపాఠశాలలో పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్స్ అందజేయలేదన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీసం మౌలికవసతులు లేక పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు విద్యాశాఖ అధికారుల కనుసైగలలో ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు రూ.లక్షల ఫీజులను దండుకుంటున్నాయని, పాఠశాలల్లోనే దుకాణాలు తెరిచి పాఠ్యపుస్తకాలను విక్రయిస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. సంక్షేమ వసతిగృహ విద్యార్థులకు మెస్‌చార్జీలు, కాస్మోటిక్ బిల్స్, విడుదల కాలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వంరూ.3,500 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజురీయాంబర్స్ మెంట్‌ను బకాయిలను విడుదల చేయడం లేదన్నారు.సంక్షేమవసతి గృహాలకు పక్కా భవనాలు లేకపోవడంతో ఎప్పుడు కూలిపోతాయో తెలియని అద్దె



భవనాల్లో విద్యార్థులు కాలమెళ్లదీస్తున్నారని తెలిపారు.నూతన విద్యా సంవత్సరం విద్యార్థులకు ఘనంగా సమస్యలతో స్వాగతం పలికిందని, ఈ సమస్యలన్నిటినీ పరిష్కారం చేయాలని ఈనెల 26న చలో కలెక్టరేట్ కార్యాలయానికి ఎస్‌ఎఫ్‌ఐ పిలుపునిచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో వందలాదిమంది విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు బానోతు వినోద్‌నాయక్, శ్రీనివాస్, గోపి, అరుణ్, సుమన్,మహేష్, సాయి, వరుణ్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతన జీఓ అమలు చేయాలి



నవతెలంగాణ-కోదాదరూరల్

మధ్యాహ్న భోజనకార్మికులకు కనీస వేతన జీఓను అమలు చేసి నెలకు రూ.25 వేలివ్వాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన మధ్యాహ్న భోజన కార్మికుల పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.పాఠశాలలు ప్రారంభం అనంతరం మధ్యాహ్న భోజన కార్మికులు పిల్లలకు భోజనం వడ్డిస్తున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రీ దేవా స్వచ్ఛంద సేవా సంస్థ అనే కొత్త సంస్థను తీసుకొచ్చి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు.20 ఏండ్లుగా పోరాటం చేసి స్వచ్ఛంద సేవా సంస్థలను వెనక్కు తరిమినా మళ్లీ వాటిని తీసుకొచ్చి కార్మికులపై రుద్దడం తీవ్రమైన చర్య అన్నారు.ఈ సమావేశంలో ఆ సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గురజాల తిరుపతమ్మ, సుంకరఅన్నపూర్ణమ్మ, రామానుజమ్మ, నాగలక్ష్మీ, రమణ, పద్మ, సుజాత, సైదమ్మ, కర్ల బుజ్జి ,తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికలలో కాంగ్రెస్‌కు 50 వేల ఓట్ల మెజారిటీ ఖాయం

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ 50వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందడం ఖాయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి నాయకులను శనివారం తన నివాసంలో పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు.నిజమైన ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వకుండా మంత్రి జగదీశ్‌రెడ్డి రౌడీలు, గూండాలు, ల్యాండ్, సాండ్, మైన్స్, వైన్స్ మాఫియాలకు అండగా నిలుస్తున్నారని ఆరోపించారు.తెలంగాణ సెంటిమెంట్‌తో సూర్యాపేట నుండి రెండుసార్లు శాసనసభ్యునిగా గెలిచి, మంత్రిగా వేలకోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించారని ఆరోపించారు.బీఆర్‌ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన నాయకులకు సముచితగౌరవం, ప్రాధాన్యత ఇస్తామన్నారు.కాంగ్రెస్‌లో చేరిన వారిలో పెద్దిరెడ్డి రాజా,మోదుగు నాగిరెడ్డి, శనగాని రాంబాబుగౌడ్,గిరిగౌడ్,



భాస్కర్,నేరెళ్ల మధు ఉన్నారు.

గ్రామాలఅభివృద్ధే ప్రభుత్వధ్యేయం

- ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్

నవతెలంగాణ-నాగారం

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలఅభివృద్ధే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శనివారం నాగారం మండలపరిధిలోని ఈటూరు గ్రామంలో సీఐఆర్‌ఎఫ్ నిధుల కింద రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించే రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. దేశానికి పల్లెలు అభివృద్ధి చెందుతేనే దేశ సంపద పెరుగుతుందని పేర్కొన్నారు.ఈటూరు గ్రామం నుండి శాంతినగర్ క్రాస్‌రోడ్ వరకు ఈ రోడ్డు విస్తరణ పనులు జరుగుతాయని తెలిపారు.సీఐఆర్‌ఎఫ్ నిధుల కింద రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల,ఆర్‌అండ్‌బీ మినిస్టర్ పర్సనల్ సెక్రెటరీ గడ్డం ముకుంద రెడ్డి,బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య,సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ యారాల రాంరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్,సర్పంచ్ పేరాల సరిత యాదగిరి,బీఆర్‌ఎస్ మండల నాయకులు చిల్లర చంద్రమౌళి,రమేశ్‌గౌడ్, ఈరేటి అంజి,ఈదుల కిరణ్, గంటనర్సింహారెడ్డి, గోడిశాల యాదగిరి,ఆర్‌అండ్‌బీ డీఈ యుగంధర్, పంచాయతీ కార్యదర్శి భవాని, తదితరులు పాల్గొన్నారు.



అంతా అసత్యప్రచారం

నవతెలంగాణ-మఠంపల్లి

టీపీసీసీ మాజీ అధ్యక్షులు, నల్లగొండ ఎంపీ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కొద్దిరోజులుగా సోషల్‌మీడియాలో పార్టీ మారుతున్నారని జరుగుతున్న ప్రచారం అవాస్తవమని కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు భూక్యామంజీనాయక్ అన్నారు. ఈవిషయమై ఆయన శనివారం విలేకర్లతో మాట్లాడుతూ పార్టీ మారాల్సిన అవసరం ఉత్తమ్ కు లేదన్నారు.ఓర్వలేని కొందరు కావాలని బదనాం చేస్తున్నారని ఆరోపించారు.ఈసమావేశంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కుక్కల నాగరాజు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒంటిపులి శ్రీనివాస్, సీనియర్ నాయకులు భూక్యా రాయసల్,మాలోత్ పున్నానాయక్, నాగానాయక్, బాలనాయక్, తదితరులు పాల్గొన్నారు.





రూ.లక్ష రుణమాఫీ ఒకే విడతలో అమలు చేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన రూ.లక్ష రుణమాఫీని ఒకే విడతలో అమలు చేయాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి సిరికొండ శ్రీను డిమాండ్ చేశారు.శనివారం మండలపరిధిలోని పెంచికల్‌దిన్న గ్రామంలో అరిబండి లక్ష్మీనారాయణ,ఓంకార్ స్మారక భవన్‌లో నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.బీఆర్‌ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకొచ్చి నాలుగున్నరేండ్లవుతున్నా నేటికీ రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీలు పెరిగి రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రుణమాఫీ కాకపోగా రైతాంగానికి బ్యాంకులు కొత్త రుణాలు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.రైతురుణమాఫీని ఒకేవిడతలో మాఫీ చేయాలని కోరారు.వానాకాలం పంట సాగు చేస్తున్న వారికి రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలివ్వాలని కోరారు.ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు మర్రినాగేశ్వరరావు ,కట్టమధుబాబు, అల్వాల శ్రీధర్, బుడిగె ధనుంజయ్‌గౌడ్, పాలకూర రాములమ్మ, మచ్చ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

బడుగు,బలహీన వర్గాల కోసం పుట్టిన టీడీపీ

నవతెలంగాణ-చిలుకూరు

బడుగు, బలహీన వర్గాల కోసం పుట్టిందే టీడీపీ అని ఆ పార్టీ మండలఅధ్యక్షులు కొండ సోమయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలో నూతనంగా జిల్లా పదవులు చేపట్టిన కొల్లు నర్సయ్య, పట్టా నాగరాజులను పార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్తినేని సైదేశ్వరరావు, మండల ప్రచారకార్యదర్శి కొల్లు సత్యనారాయణ, సీనియర్ నాయకులు సాతులూరి గురవయ్య, కొండా లక్ష్మయ్య,మరిది శ్రీను, తలారి పుల్లారావు,గుజ్జుల నర్సిరెడ్డి, గంగిరెడ్డి,సైదిరెడ్డి, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.





ఆదర్శనీయుడు ఎల్లంచెట్టి జయరాములు

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరికి చెందిన ఎల్లంచెట్టి జయరాములు ఆదర్శవంతుడని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన రాముల కుటుంబాన్ని శనివారం ఆయన పరామర్శించారు.మృతుని చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.అనంతరం మాట్లాడుతూ రాములు జీవించి ఉన్న కాలంలో ఎంతో ఆదర్శవంతంగా బతికారన్నారు.ఆయన బాటలు పెద్ద కుమారుడు వీరస్వామి పార్టీ మండల కమిటీ సభ్యునిగా పనిచేస్తున్నాడని, చిన్న కుమారుడు మంగులు తోడుగా ఉంటున్నాడని తెలిపారు.ఆయన జీవితాంతం పేదల కోసం పని చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు నాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సర్పంచ్ కర్నాటి అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ నిజాముద్దీన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు రేపాకులమురళి, చిన్న వీరమల్లు, మండల కమిటీ సభ్యులు పిన్నప రెడ్డి వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు పాశం వెంకటనారాయణ, పురుషోత్తం, యానాలసోమయ్య, అబ్దుల్‌నబీ, గ్రామప్రజలు,బంధువులు పాల్గొన్నారు.



పండ్లు పంపిణీ చేయడం అభినందనీయం

నవతెలంగాణ-నూతనకల్

రోగులకు పండ్లు పంపిణీ చేయడం అభినందనీయమని మండల వైద్యాధికారిణి కీసర ఆశ్రితరెడ్డి అన్నారు.శనివారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మిర్యాల గ్రామ సర్పంచ్ కనకటి సునీత వెంకన్నల పెండ్లి రోజు సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కరుణసాగర్ ,మారగాని రమేశ్, ముత్యం ప్రసాద్,గుండగాని మహేందర్, కాముని కిరణ్‌కుమార్, మారగాని మహేష్, చల్లమల్ల నరేష్, ప్రవీణ్ లింగన్న, గణేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలపరిధిలోని సంగెం గ్రామంలో కొన్నేండ్లుగా నెలకొన్న విద్యుత్ సమస్యను ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ తీర్చడం పట్ల స్థానిక సర్పంచ్ ఏశమల్ల సుశీల సామేల్ హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆమె శనివారం మాట్లాడుతూ గ్రామంలో కొన్నేండ్లుగా అన్నారం,రాజన్నతండా,సంగెం మీదుగా గుడితండా వరకు అన్నారం సబ్‌స్టేషన్ నుండి ఉన్న విద్యుత్ లైన్‌కు ఎక్కడా ఏబీ స్విచ్ లేకపోవడంతో ఏ ఒక్క దగ్గర లైన్ ప్రాబ్లమ్ అయినా ఆ రోజంతా సంగెం గ్రామప్రజల ఇండ్లల్లో విద్యుత్ సరఫరా కావడం లేదన్నారు.దీంతో మోటార్లు నడవక, నీళ్ల సరఫరా కాక ఇబ్బందులు తప్పడం లేదన్నారు.ఈ సమస్యను అధికారులు దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోకపోవడంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారన్నారు.దీంతో స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి వెంటనే రాజన్నతండాకు వెళ్లేదగ్గర, గుడితండాకు వెళ్ళేదగ్గర రెండు ఏబీ స్విచ్‌లు వేయించడంతో విద్యుత్‌సమస్య తీరిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏశమల్ల సృజన్, కాకులారపు మధుసూదన్‌రెడ్డి,జటంగిరవి,మల్యాల వెంకన్న, ఏశమల్ల శ్రీను, దుబ్బాక సంసోను,తుర్కనాగరాజు, అనంతోజు సంతోష్,వెంకటరత్నం,బీసు, దండ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



కోదాడలో జోయాలుక్కాస్ ప్రదర్శన అమ్మకాలు ప్రారంభం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని మేళ్లచెర్వు కాశీనాథం ఫంక్షన్‌హాల్ లో ఏర్పాటు చేసిన ప్రముఖ బంగారు, వజ్రాభరణాల రిటైల్ షోరూమ్‌లో ఒకటైన జోయాలుక్కాస్ గోల్డ్ , డైమండ్స్ అమ్మకాల ప్రదర్శనశాలను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోయాలుక్కాస్ వంటి షో రూమ్‌లలో కొనుగోలు చేయడానికి హైదరాబాద్, విజయవాడ వంటి నగరాలకు వెళ్ళనవసరం లేకుండా పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆకర్షణీయమైన డిజైన్లతో ఏర్పాటుచేసిన నిర్వాహకులను అభినందించారు. అనంతరం ప్రదర్శనలో ఉంచిన వివిధ రకాల బంగారు, వజ్ర ఆభరణాలను తిలకించారు.ఈ సందర్భంగా సంస్థ రీజినల్ హెడ్ రాబిన్ తంబి మాట్లాడుతూ వినియోగదారులకు ప్రతి సందర్భానికి సరిపడే ఆభరణాలను నేటి నుండి మూడు రోజులపాటు 24,25,26వ తేదీలలో డైమండ్, గోల్డ్, ప్లాటినం, సిల్వర్ సరికొత్త డిజైన్లతో ప్రదర్శన , అమ్మకాలు అందుబాటులో ఉంటాయన్నారు.ప్రతి వస్తువు కొనుగోలుపై ప్రత్యేకమైన ఆఫర్లతో విక్రయిస్తున్నందున పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జోయాలుక్కాస్ రీజినల్ హెడ్ రాబిన్ తంబి,స్టోర్ మేనేజర్ మణికంఠ, మార్కెటింగ్ ఇన్‌చార్జి శ్రీనివాస్,వెంపటి మధుసూదన్, కోటమధు, తుమ్మలపల్లిభాస్కర్, గింజుపల్లి రమేష్,దేవబత్తిని సురేష్, గుండెల సూర్యనారాయణ,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
ఆదివారం 25 జూన్ 2023

ప్రారంభం కానీ మధ్యాహ్న భోజనం

నవతెలంగణ-వలిగొండరూరల్



మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రారంభమై 13 రోజులు కావస్తున్న మధ్యాహ్న భోజనం పిల్లలకు అందించడం లేదని తల్లిదండ్రులు ఆరోపించారు. పాఠశాలలో ఒక్కరే ఉపాధ్యాయుడు ఉండడం వల్ల అతను సెలవు పై వెళ్లినప్పుడు పిల్లలు ఇబ్బందులకు గురవుతున్నారని మరొక ఉపాధ్యాయుని నియమించాలని గ్రామస్తులు కోరారు. ఈ విషయంపై అధికారులు స్పందించి పాఠశాలలో గల ఇబ్బందులు తొలగించాల్సిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

ప్రయివేటు పాఠశాలల అధికఫీజులను అరికట్టాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరులోని ప్రయివేటు పాఠశాలల అధిక ఫీజులను అరికట్టాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ మాజీ కార్యదర్శి మంగ అరవింద్ ,డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎలుగల శివ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలల ఆర్థిక దోపిడీ మూలంగా విద్యార్థుల తల్లిదండ్రులు విపరీతమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రైవేట్ పాఠశాలల్లో పర్యటించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఎంఈఓ కార్యాలయం అధికారి చైతన్యకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సుధా గాని నవీన్, మాల్లూరి అజయ్ , భీమ గాని సంపత్ ,గుడికుంట్ల రమేష్, నిడిగొండ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



మహితకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



డీవైఎఫ్ఐ , ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వైద్య రంగంలో సీటు సాధించిన ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన మొరిగాడి మహితను శనివారం శ్రీ రామకృష్ణ విద్యాలయం ఆవరణలో శాలువాతో సన్మానించారు.చదువుల తల్లి సావిత్రిబాయి ఫూలే చిత్రపటాన్ని ప్రదానం చేశారు. అనంతరం డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెన్న రాజేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ బండిరాల శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి యువతను ప్రోత్సహించాలని, యువత ఉన్నత చదువులకు వెళ్లి తల్లి తండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాలయం వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేష్ ,డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి భువనగిరి గణేష్ , జిల్లా కమిటీ సభ్యులు వడ్డేమాన్ విప్లవ్ , నాయకులు ఎక్కాల్ దేవ్ భాస్కర్ , పాఠశాల ఉపాధ్యాయులు జయమ్మ ,వాణిశ్రీ ,అన్నపూర్ణ, ప్రసన్నలక్ష్మి, సిద్ధులు , భీమేష్ ,పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌రెడ్డికి ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరురూరల్



మండలంలోని మందనపల్లి గ్రామానికి చెందిన పాడి రైతులు మదర్ డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డిని శనివారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటగిరి పాండరి ,గ్రామ శాఖ అధ్యక్షుడు సుంచు మహేందర్ ,మాజీ పాల సంఘం చైర్మన్ నారి వీరస్వామి ,వార్డు సభ్యులు ఉట్కూరి బాలరాజు, డైరెక్టర్లు దేగల రవి ,బండి బిక్షపతి ,జంగా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి దేవస్థానంలో అవకతవకలను సరిచేయాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన యాదాద్రి దేవస్థానంలో అవకతవకలు కండ్లకుగట్టినట్టుగా కనిపిస్తున్నాయని వాటిని వెంటనే సరిచేయలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుగ్గ నవీన్, గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యాదాద్రి వాహనాల పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ యాదాద్రి దేవస్థానానికి వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన,దేవాలయం ఆవరణలో ఎక్కడ చూసినా అవకతవకలు ఉన్నాయన్నారు.కనీసం ప్రయాణికుల కోసం సేద తీరడానికి విశ్రాంతి ప్రదేశాలు కూడా లేవన్నారు. దేవాలయానికి వచ్చే భక్తులకు వాహనాలు నిలిపే స్థలాన్ని రెండున్నర కోట్లతో టెండర్ కు కాంట్రాక్టు ఇచ్చిన కనీసం పార్కింగ్ స్థలంలో వాహనాలకు, వాహనదారులకు నీడ కూడలేదన్నారు. చిన్న తేలికపాటి వర్షానికి చెరువు లాగా మారిపోతుందోని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రస్తుతం ఉన్న పార్కింగ్ స్థలం యాదగిరిపల్లి గ్రామానికి చెందిన చెరువు కుంట ఉందని దాని స్థానంలోనే పార్కింగ్ పెట్టడం అవగాహన రాహిత్యమని విమర్శించారు. వెంటనే పార్కింగ్ స్థలంలో మట్టి పోసి దాని ఎత్తును పెంచి కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయకార్యదర్శి చెన్న రాజేష్, పట్టణ నాయకులు కోనపురం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌సీసీతో విద్యార్థులకు బంగారు భవిష్యత్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎన్‌సీసీతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎస్.నారాయణ, ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్ అన్నారు. శనివారం స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో రెండేండ్లు ఎన్‌సీసీ కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థు లకు, రెండు సంవత్సరాల కాలంలో డ్రిల్, ఆయుధాల వినియోగం, మ్యాప్‌రీడింగ్, అంశాల తోపాటు శారీరక, మానసిక వికాసం, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాలు పెంపొం దించా మన్నారు. ఎన్సిసి సర్టిఫికెట్లు భవిష్యత్తు జీవితంలో విద్య, ఉద్యోగ అవకాశాలలో ఎంతో తోడ్పడ తాయని వివరించారు. వైష్ణవి, అర్చన, భాను, శ్రీ తేజస్విని, కృష్ణ హేమంత్ భరత్ లకు సర్టిఫికెట్ల అందజేశారు.విద్యార్థులను ఉపాధ్యాయుల అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్య కమిటీ చైర్మన్ సీస గోవర్ధన్, ఆర్మీ అధికారులు భాషా, నిఖిల్, ఉపాధ్యాయులు మంద సోమరాజు, హరినాథ్ రెడ్డి, మురళి, శ్యామసుందరి, శేఖర్, సాంబశివ, కాజా అలీ, నవీన్, వేణు, మేరీ స్వరూపారాణి, కవిత, లక్ష్మమ్మ, మీరా, సిఆర్పి తిరుపతి పాల్గొన్నారు.



ఇంకుడుగుంతలు, మరుగుదొడ్లు 100 శాతంపూర్తి చేయాలి

నవతెలంగాణ-ఆలేరురూరల్

ప్రతి గ్రామంలోనూ ఇంకుడు గుంతలు మరుగుదొడ్లు వందశాతం పూర్తి చేయాలని డీఆర్‌డీఓ నాగిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎస్ ఎస్ జి 2023 స్వచ్ఛ సర్వేక్షణ లో భాగంగా రాజపేట ఆలేరు మండలాల పంచాయతీ కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు వి బీకే లకు మండల స్థాయి అధికారులకు స్వచ్ఛ భారత్ శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు .ఈ సమావేశానికి వారు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని ప్రతి గ్రామంలో ఓడిఎఫ్ ప్లస్ గ్రామంగా తీర్చిదిద్దాలని అంశంపై శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లు జ్ఞాన ప్రకాష్ రావు, బాల శంకర్ ,ఎంపీ ఓ సలీం, మజీద్ ,దినకర్ ఎస్‌ఆర్‌పి రాజశేఖర్ ,ఎస్ బి ఎం మురళి, ఏపీఎం మీనా పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా కిష్టయ్య

నవతెలంగాణ- ఆలేరురూరల్



మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన కోరు కొప్పుల కిష్టయ్య వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. శనివారం ఆయనస్థానికంగా విలేకర్లతో ఈ సందర్భంగా కిష్టయ్య మాట్లాడుతూ ప్రస్తుతం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నానని తెలిపారు. తన ఎదుగుదలకు సహకరించిన ఆలేరు శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు సహకరించిన గ్రామ శాఖ కార్యదర్శి జనగాం వెంకట పాపి రెడ్డికి, సర్పంచ్ కోటగిరి జయమ్మకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రూప్-4 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



వచ్చే జూలై 1న నిర్వహించనున్న తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ గ్రూప్ - 4 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కాన్ఫరెన్స్ హాలులో ఆయన అధికారులతో కలిసి గ్రూప్ -4 పరీక్ష ఏర్పాట్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 70 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. భువనగిరిలో 35, బీబీనగర్ ఒకటి, ఆలేరులో 6, యాదగిరిగుట్టలో 3, మోత్కూరులో ఒకటి, రాజపేటలో ఒకటి, బొమ్మలరామారంలో ఒకటి, రామన్నపేటలో 2, వలిగొండలో 2, చౌటుప్పల్లో 15, పోచంపల్లిలో 3 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్షకు 19 వేలా 800 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, కేంద్రాలలో తాగునీరు, పారిశుద్యం ఏర్పాట్లు చేయాలని, వైద్య సిబ్బందితో ఓఆర్ఎస్ ప్యాకెట్స్, మందులు, ప్రాథమిక చికిత్స ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జూలై ఒకటవ తేదీన ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, పరీక్షా కేంద్రానికి ఉదయం పరీక్షకు 8 గంటల నుండి 9.45 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని, 9.45 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాలుకు అనుమతించబడరని, మధ్యాహ్నం పరీక్షకు 1 గంటల నుండి 2.15 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని, 2.15 గంటల తర్వాత ఒక్క నిమిషము ఆలస్యమైనా పరీక్ష హాలుకు అనుమతించబడరని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు. అడ్మిట్ కార్డుతో పాటుగా ఏదైనా గుర్తింపు కార్డును పరీక్ష కేంద్రానికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి భూపాల్ రెడ్డి, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి కెవి ఉపేందర్ రెడ్డి, ఎసిపి కోట్ల నర్సింహ్మారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, సహాయ కోశాధికారి మోహన్ కుమార్, కలెక్టరేటు సూపరింటెండెంట్ శ్రీనివాస రాజు, విద్యుత్ శాఖ డిఇ శ్రీనివాసచారి లు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు, ప్రశంసా పత్రాలు అందజేత

- విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ ముందుండాలి
- దాత డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-భువనగిరిరూరల్



ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాగాయత్ పదవ తరగతి ఫలితాల్లో మొదటి మూడు స్థానాలు సంపాదించిన విద్యార్థులకు సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదు బహుమతులు ప్రదానం చేశారు. భువన భారతి సాహిత్య వేదిక అధ్యక్షులు గడ్డం నరసింహారెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సహకం ఆర్థిక సహాయం చేయడానికి ముందుంటామని సత్య సాయి ట్రస్ట్ నిర్వాహకులు సోమ సీతారాములు తెలిపారు. దాత డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, రేఖల ఆనందం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, దాతలు రాసముల్ల వినోద్, డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు కే నర్సిరెడ్డి, శ్యామ్ సుందర్, అమృత, ఉమా , నాగమణి, పెన్షనర్స్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్అండ్‌బీ అధికారులు

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాస్తారోకో

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట-అమ్మనబోలు రూట్లో రోడ్డు ధ్వంసమైందని, ఆర్అండ్‌బీ అధికారులు రోడ్డును బాగుచేయకుండా ప్రజల ప్రాణాలతో



చెలగాటమాడుతున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. మండలంలోని మునిపంపుల, దుబ్బాక సిపిఐ(ఎం) పార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో శనివారం మూడు వాగుల వంతెన వద్ద ధ్వంసమైన రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుకు మరమ్మతులు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల రామన్నపేట-అమ్మనబోలు రూట్ రోడ్డు గుంతలమయంగా మారి ప్రయాణాలు నరకంగా మారుతున్నాయన్నారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారన్నారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు బాగుచేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) మండల కమిటీ సభ్యులు మేడి గణేష్, ఉప సర్పంచ్ గుండాల భిక్షం, శాఖ కార్యదర్శి తొలుపునూరి శ్రీనివాస్, గంటెపాక శివకుమార్, భూడిద భిక్షం, జోగు శ్రీనివాస్, గట్టు నర్సింహ, జంపాల ఉమాపతి, మేడి మధుబాబు, సంజీవ, తెల్కలపల్లి యాదగిరి, నోముల రమేష్, యాదాసు నర్సింహ్మ, సంజీవ, గుండాల ప్రసాద్, మధు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

తమ ప్రతిభను వ్యక్తీకరించడానికి అమూల్య అవకాశం

- యువ ఉత్సవ్- భారత్ ఏ 2047

నవతెలంగాణ-భువనగిరి



విద్యార్థులు యువకులు ప్రతిభను వ్యక్తీకరించడానికి అమూల్యమైన అవకాశం భారత్ఏ2047 అని జిల్లా యువజన క్రీడల అధికారి ధనుంజయ పర్యావరణవేత సురేష్ గుప్తా తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువజన వ్యవహారాలు ,క్రీడా మంత్రులతో శాఖ భారత ప్రభుత్వ నెహ్రూ యువ కేంద్రం నలగొండ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువ ఉత్సవ భారత్ ఏ2047 ఏర్పాటు చేశారు. ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి ఈవెంట్‌కూ మొదటి ద్వితీయ తృతీయ నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. భారత దేశ పౌరుల కర్తవ్య భావం అనే అంశంపై యంగ్ ఆర్టిస్ట్ టాలెంట్ హంట్- పెయింటింగ్, యువ రచయితల టాలెంట్ హంట్ -పద్యం, ఫొటోగ్రఫీ, డిక్లమేషన్(వకృత్వ) , కల్చరల్ ఫెస్టివల్- గ్రూప్ ఈవెంట్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఆఫీసర్ ప్రవీణ్ సింగ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి పాపి రెడ్డి గారు, ఈటి లెక్చరర్ కిష్టయ్య, నవభారత్ యూత్ అధ్యక్షులు సరగడ కరుణ్, కొండ నాయక్, అంబేద్కర్, సంపత్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే జులై 6 నుండి జీపీ కార్మికుల సమ్మె



నవతెలంగాణ-భువనగిరి

గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయకపోతే జులై 6 నుండి సమ్మెలోకి వెళ్తామని ప్రభుత్వానికి హెచ్చరిక గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసీ జిల్లా చైర్మెన్ దాసరి పాండు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం జిల్లా కేంద్రంలో జేఏసీ ఆధ్వర్యంలో సాయిబాబా గుడి నుండి రైతు బజారు వద్ద వరకు మహాప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ జేఏసీ జిల్లా చైర్మెన్ దాసరి పాండు , జిల్లా కోశాధికారి వడ్డెబోయిన వెంకటేశం మాట్లాడుతూ జీపీ ఉద్యోగా, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలేదన్నారు. గ్రామపంచాయతీల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న పంచాయతీ సిబ్బంది పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పెరుగుతున్న ధరలకనుకూలంగా జీవో 60 ఆధారంగా విభజన చేసి రూ. 15వేలు, 19వేలు, 20వేల చొప్పున గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని కోరారు. కార్మిక చట్టాలైన ఈఎస్ఐ,పీఎఫ్ అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. 51 జీవో రద్దు చేయాలని మల్టి పర్పస్ విధానం రద్దు చేయాలని కారోబార్లను బిల్ కలెక్టర్‌ను పంచాయతీ సహాయ కార్యదర్శిగా నియమించాల డిమాండ్ చేశారు. పరిష్కరించనిపక్షంలో జులై 6 నుండి సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా కన్వీనర్లు పొట్ట యాదమ్మ, గడ్డం ఈశ్వర్, బాండెల భిక్షం, మంద యాదగిరి, బాల మల్లయ్య స్వామి, కిష్టయ్య, రమేష్, బాలయ్య, సోమయ్య వెంకటయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదివి ఉన్నతశిఖరాలు అధిరోహించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్య అన్నారు. శనివారం మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్కూల్ బ్యాగులను విద్యార్థులకు ఆయన పంపిణీచేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ దేవేందర్, క్లబ్ ప్రతినిధులు దాచేపల్లి ప్రకాశ్, కాసుల వెంకటేశం, గోశిక కరుణాకర్, కొసనం రాంరెడ్డి, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, మొగుదాల రమేశ్‌గౌడ్, ఎమ్‌డి.అత్తార్‌పాషా, సిలివేరు మంగయ్య, ఎస్.సత్యనారాయణ పాల్గొన్నారు.



నేడు ప్రజాసంఘాల ఐక్య పోరాట వేదిక సమావేశం

నవతెలంగాణ-గుండాల

నేడు ప్రజా సంఘాల పోరాట ఐక్య వేదిక గుండాల మండల విస్తృత స్థాయి సమావేశం ఉదయం 11 గంటలకు స్థానిక గ్రంథాలయ ఆవరణలో నిర్వహించనున్నట్టు గొర్రెల,మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు,ఆసరా పింఛన్లు ఇవ్వాలని,ఇంటి స్థలం పట్టా సర్టిఫికెట్లు ఉన్న వారికి లే అవుట్ చేసి స్థలం అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి వ్యకాసజిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి హాజరుకానున్నట్టు తెలిపారు.



మార్కెట్ వైస్‌చైర్మెన్, డైరెక్టర్లకు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్‌గా ఎన్నికైన పట్టణానికి చెందిన పోరెడ్డి శ్రీనివాస్, డైరెక్టర్లుగా ట్రేడర్స్ కోటాలో ఇల్లెందుల మల్లేష్ గౌడ్, పాషికంటి శ్రీనివాస్, కుండే. సంపత్ , పత్తి.వెంకటేష్‌లను శనివారం జెడ్పీహెచ్ఎస్ క్రీడా మైదానంలోబీఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ సరాబు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఒకటో వార్డులో వేర్వేరుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంగ నరసింహులు, మొరిగాడి వెంకటేష్, ఆడెపు బాలస్వామి, దాసి సంతోష్, బేతి రాములు, సిరిగిరి విద్యాసాగర్, దయ్యాల సంపత్ , గుజ్జా అశోక్, అలేటి అనిల్, నాగభూషణం, మధుసూదన్, జంగా శ్రీధర్, మొరిగాడి సుజాత , బొట్ల పద్మ, రామచందర్, మోహన్, జంగ సుకృత్, యేలుగల వంశీ ,వెలుగల సంతోష్, బొట్ల రంజిత్, సాంబయ్య, పూర్ణచందర్, యూనిస్, గోరేమియా తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేటలో..

26న తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

అర్హులైన పేదలందరికీ ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్‌చేస్తూ ఈనెల 26న తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజాసంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలందరికీ ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలన్నారు. రేషన్ కార్డు ఇప్పటికీ లేని పేదలు చాలామంది ఉన్నారన్నారు. వారికి గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం లేదన్నారు. ఇంటి స్థలం లేని పేదలకు స్థలాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్, గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావండ్లపల్లి బాలరాజు, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు మెట్టు శ్రవణ్ కుమార్, మునికుంట్ల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ధర్నాను జయప్రదం చేయండి

తుర్కపల్లి : నిరుపేదల కోసం ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఈనెల 26న ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం కోరారు. శనివారం మండలకేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో ప్రజాసంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేండ్లు గడిచినా డబుల్ బెడ్ రూమ్ లకు సౌకర్యాలు కల్పించలేదన్నారు. ఇంకా చాలామంది నిరుపేదలు వారికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, సొంత ఇంటికి మూడు లక్షల రూపాయలు ఇస్తానని గవర్నమెంట్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. 57 ఏండ్లు నిండిన వారికి పెన్షన్లు ఇవ్వాలని రేషన్ కార్డులు ఇవ్వాలని ఒక్కో నియోజకవర్గానికి 30 వేల ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తలారి మాతయ్య , సీఐటీయూ మండల కన్వీనర్ తూటి వెంకటేశం రైతు సంఘం మండల అధ్యక్షులు సిల్వర్ పెంటయ్య, ట్రాన్స్‌పోర్టు జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన బలరాం, తదితరులు పాల్గొన్నారు.



దేశంలోనే సంక్షేమపథకాల్లో ముందున్న తెలంగాణ

నవతెలంగాణ-అడ్డగూడూర్

దేశంలోని అన్ని రాష్ట్రాలలోకెల్లా తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాల్లో ముందు ఉందని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు : కాంగ్రెస్ , బీజేపీ నాయకులు సీఎం అభ్యర్థి ఎవరో ప్రజలకు చెప్పే దమ్ము , ధైర్యం ఆ పార్టీలకు లేదన్నారు. 65 ఏండ్ల సమైక్య పాలకుల పాలనకు ఇప్పుడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి , సంక్షేమ పథకాలతో ప్రజల్లో బీఆర్ఎస్ పట్ల విశ్వాసనీయత పెరిగిందన్నారు. ఈనెల 27న తిరుమలగిరిలో నిర్వహించ తలపెట్టిన తుంగతుర్తి నియోజకవర్గం ప్రగతి నివేదన బహిరంగ సభకు బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , మంత్రి కేటీఆర్ , రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరుకానున్నట్టు తెలిపారు. సభకు అడ్డగూడూరు మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యం గౌడ్ , ఎంపీపీ దర్శనాల అంజయ్య , మాజీ చైర్మెన్ తీపిరెడ్డి మెగారెడ్డి , మార్కెట్ మాజీ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్, పిఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు , మాజీ ఎంపీటీసీ జనార్ధన్ రెడ్డి , కో ఆప్షన్ సభ్యులు మాదాను ఆంథోని , సర్పంచ్ బాల్యంల త్రివేణి , ఉప సర్పంచ్ రణధీర్ రెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షులు నాగులపల్లి దేవగిరి , బీఆర్ఎస్ నాయకులు బి. విద్యాసాగర్, గూడెపు పరమేష్ , బాబు మహాజన్ , ఎలేందర్ , వెంకట్ రెడ్డి , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద రోటరీ క్లబ్ అధ్యక్షులు సద్ది వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రక్త దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడు తు అన్ని దాన ల కన్నా రక్త దానం చాలా గొప్పది అని తెలిపారు .70మంది వరకు రక్త దానం చేసారు అని తెలిపారు ఈ కార్యక్రమం లో ఏసిపి వెంకట్ రెడ్డి రాఘవేంద్ర. కావ్య. కొండల్ రెడ్డి.బుజ్జి రెడ్డి. లక్ష్మి నర్సింహా రెడ్డి. జంపాల అంజయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని భర్తరఫ్ చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ముదిరాజ్ కులస్తుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని ప్రభుత్వం వెంటనే భర్తరఫ్ చేయాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు బుడిగ అంజయ్య, భాషబోయినభాస్కర్ డిమాండ్ చేశారు.హుజూరాబాద్‌లో మీడియాలో పని చేస్తున్న అజయ్‌ను దుర్భాషలాడడంతో పాటు ముదిరాజ్ కులాన్ని ఎమ్మెల్సీ అసభ్య పదజాలంతో దూషించడాన్ని నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని రంగాథియేటర్ చౌరస్తాలో దహనం చేశారు.అనంతరం మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యం ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులను పక్కనపెట్టి, కౌశిక్‌రెడ్డిలాంటి వ్యక్తికి సీఎం కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇవ్వడాన్ని ఖండించారు.వెంటనే ఎమ్మెల్సీ ముదిరాజ్‌కులస్తులకు క్షమాపణ చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా రానున్న రోజుల్లో కౌశిక్‌రెడ్డిని అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు భాషబోయిన భాస్కర్, నియోజకవర్గ అధ్యక్షులు మూసి. శ్రీనివాస్, తేనే ధనుంజయ,చాపల శ్రీను, పి.రామయ్య, సారగండ్లసత్తయ్య, వీరబాబు, ఎల్లయ్య తోకల, మాలుసూర్,అల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: ముదిరాజ్‌లను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని కఠినంగా శిక్షించాలని ముదిరాజ్ యువసేన రాష్ట్ర నాయకులు



గణేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఆదివారం తిరుమలగిరి మున్సిపల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తామని, ముదిరాజ్‌లందరూ హాజరుకావాలని కోరారు.

తుంగతుర్తి: ముదిరాజ్‌లను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని కఠినంగా శిక్షించాలని కొండరాజు ముదిరాజ్ డిమాండ్ చేశారు.మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఈ సమావేశంలో ముదిరాజ్ యువజన నాయకులు కొండా నరేష్, బచ్చలనాగరాజు, కొండా అజిత్ పాల్గొన్నారు.

27న తిరుమలగిరిలో ప్రగతి నివేదన సభ

నవతెలంగాణ-అర్వపల్లి

ఈనెల 27న తిరుమలగిరిలో జరిగే ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని .బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పొట్టెపాక సైదులు కోరారు.మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అధ్యక్షతన జరిగే సభకు ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఐటీశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరుకానున్నట్టు తెలిపారు.

పెద్దమైసమ్మ తల్లిపండుగ మహోత్సవంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో శనివారం జరుగుతున్న పెద్ద మైసమ్మ తల్లి పండుగ మహోత్సవానికి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ హాజరై అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.గ్రామప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, సర్పంచ్ శాతవాహనరావు, నాయకులు దూపటి రవీందర్, దయాయాదవ్, సందీప్‌నేత, ప్రవీణ్ పాల్గొన్నారు.

రూ.లక్ష రుణమాఫీ ఒకే విడతలో అమలు చేయాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సీఎంకేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన రూ.లక్ష రైతు రుణమాఫీని ఒకే విడతలో అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకొచ్చి నాలుగున్నరేండ్లు గడుస్తున్నా ప్రభుత్వం నేటికీ రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీలు పెరిగి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.పైగా బ్యాంకులు రైతులకు కొత్త రుణాలివ్వాలని డిమాండ్ చేశారు.



యువత స్వయంశక్తితో ఎదగాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

యువత స్వయంశక్తితో ఎదగాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.శనివారం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ న్యూలుక్ మెన్స్‌వేర్ దుకాణాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.యువతకు అండగా ప్రభుత్వం ఉంటుందన్నారు.నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు వెంపటిమధుసూదన్, దేవబత్తుని సురేష్, గింజుపల్లి రమేశ్, సురేష్, తుమ్మలపల్లి భాస్కర్, వార్డు కౌన్సిలర్లు కోటమధుసూదన్, గుండెల సూర్యనారాయణ, ఒంటిపులి శ్రీనివాస్, గంధంపాండు, సంగిశెట్టి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల

వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడాలని సర్పంచుల ఫోరం జిల్లా కన్వీనర్ దొంగరి కోటేశ్వరరావు అన్నారు.శనివారం తుల్జారావుపేట గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బందితో మురుగుకాల్వల్లో పూడిక తీయించి మాట్లాడారు.గ్రామప్రజలు వర్షాకాలంలో దోమలు వ్యాప్తి చెందకుండా, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి సహాయసహకారాలతో గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ పత్తిపాక వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉప్పేల వీరారెడ్డి ఐదో వర్థంతి సభ

నవతెలంగాణ-చింతలపాలెం

మండలకేంద్రంలో నేడు తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట యోధులు ఉప్పేల వీరారెడ్డి ఐదో వర్థంతి సభ నిర్వహించనున్నట్టు సీపీఐ జిల్లా నాయకులు వి.నారాయణరెడ్డి తెలిపారు.శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి చింతిరాల రవి, మహిళ సమాఖ్య మండల అధ్యక్షురాలు భీమిశెట్టి పద్మ, గొంగరెడ్డి వెంకటరెడ్డి, గంధం మంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ పంపిణీ

నవ తెలంగాణ- ఆలేరు టౌన్

సంఘమిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో ఆలేరు పట్టణానికి చెందిన కుడుదుల భాగ్యలక్ష్మి కి శనివారం రూ.10 వేల విలువగల కుట్టు మిషన్‌ను పంపిణీచేశారు. ఈ కార్యక్రమం లో ఆలేరు ఐదవ వార్డు కౌన్సిలర్ సంగు భూపతి , సంఘమిత్ర సేవా సమితి కార్యదర్శి కంతుల శంకర్ , పులిపలుపుల మహేష్, వడ్డెమాను కిషన్ ,తునికి దశరథ, కళ్లెం రాజు, బింగి భాను ,కొత్త చంద్రశేఖర్ , చిట్టిమిళ్ల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి హక్కుల సాధనకు మరో పోరాటానికి సిద్ధం కావాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

విద్యా ఉద్యోగ రాజకీయాల్లో అత్యంత వెనుకబడ్డ పద్మశాలిల హక్కుల సాధనకు మరో పోరాటానికి సిద్ధం కావాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిరందాస్ ధనుంజయ పిలుపునిచ్చారు. శనివారం జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా చిరందాస్ ధనంజయ్య సమక్షమంలో పూర్తిస్థాయి సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యనిర్వాహక అధ్యక్షులుగా తడుక రమేష్ , ఉపాధ్యక్షులుగా అల్లే బాల్ లింగం , అంకం మురళి , వల్లందాస్ ఆదినారాయణ , కైరం కొండ సుదీర్ , కట్కం వెంకటేష్ , బేతి రాములు , ప్రధాన కార్యదర్శిగా రాపోలు వీర మోహన్, కార్యదర్శులుగా కాటబత్తుల గంగేశ్వర్ , గజం సత్యనారాయణ, ఐటి పాముల రవీందర్, చిందం ప్రకాష్ , కైరం కొండ నాగభూషణం , అంకం పాండు. ఆర్గనైజే ఆర్గనైజేషన్ సెక్రెటరీగా చిట్టిపోల్ శ్రీధర్ , ప్రచార కార్యదర్శిగా గుజ్జఅశోక్ , కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకునారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చిరందాస్ ధనంజయ్య నూతన కార్యవర్గాన్ని పూలమాలతో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈనెల 28న జిల్లా కేంద్రంలో నూతన పద్మశాలి సంఘం కార్యాలయ ప్రారంభోత్సవం, నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి బిక్షపతి , మాజీ అధ్యక్షులు చుంచు నాగభూషణం , మాజీ జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశం , పెంట బాలరాజ్ , గుర్రం శ్రీనివాస్ , కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘానికి శరభయ్య చేసిన కృషి మరువలేనిది

నవతెలంగాణ-కోదాడరూరల్

ఆర్యవైశ్య సంఘానికి బెలిదె శరభయ్య చేసిన కృషి మరువలేనిదని బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాయపూడి వెంకటనారాయణ అన్నారు.శనివారం పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు బెలేదె శరభయ్య సంవత్సరికం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు రాయ పూడి వెంకటనారాయణ, కుక్కడపు బాబు, వెంపటి మధు, మున్సిపల్ కౌన్సిలర్ మామిడి రామారావు, బండారు శ్రీనివాసరావు, కుమారులు అశోక్, శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా వీర మోహన్

- సహాయ కార్యదర్శిగా కైరంకొండ నాగభూషణం

నవతెలంగాణ- రామన్నపేట





పద్మశాలి సంఘం జిల్లా కార్యవర్గంలోకి రామన్నపేట మండలానికి చెందిన ముగ్గురు పద్మశాలీలకు స్థానం లభించింది. ప్రధాన కార్యదర్శిగా సిరిపురం గ్రామానికి చెందిన రాపోలు వీరమోహన్, సహాయ కార్యదర్శిగా పట్టణానికి చెందిన కైరం కొండ నాగభూషణం, జిల్లా కార్యవర్గ సభ్యులుగా వెల్లంకి గ్రామానికి చెందిన గంజి శ్రీనివాస్ శనివారం జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు తీరందాస్ ధనుంజయ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పద్మశాలీలు, చేనేత వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వారి వెంట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, పద్మశాలీలు మహేశ్వరం అశోక్, సురపల్లి యాదగిరి, గంజి నాగమల్లేష్, నాగరాజు తదితరులు ఉన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

నవతెలంగాణ - భువనగిరి

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ,ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె.మురళీమోహన్ శనివారం స్థానిక పట్టణంలోని సాయి కృప డిగ్రీ కళాశాలలో న్యాయవిజ్ఞానా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను ఎవ్వరూ సేవించొద్దన్నారు. దానికి అలవాటు పడినట్లయితే జీవితం అంధకారమవుతుందన్నారు. ఎన్‌డిపిఎస్ చట్టాలు కఠినంగా ఉన్నాయని శిక్షలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్, సాయి కృప డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన హంగులతో ఇండోర్ స్టేడియం ప్రారంభం

నవతెలంగాణ - భువనగిరి

పట్టణంలో నూతన హంగులతో నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని త్వరలో ప్రారంభించుకుంటున్నట్టు జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇండోర్ స్టేడియంలో పట్టణ ప్రగతి నిధులు 13 లక్షలతో సింథటిక్ కోర్టు, 2 టేబుల్ టెన్నెస్ కోర్టులు, 2 క్యారమ్ బోర్డులు, లైటింగ్ పనులు ఏర్పాటు చేయడం జరిగిందని, 2 లక్షల 30 వేల జనరల్ ఫండ్ నిధులతో పెయింటింగ్ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. త్వరలోనే పబ్లిక్ టాయ్ లెట్స్ పనులు చేపడతామని తెలిపారు. క్రీడాకారులకు, పట్టణవాసులకు ఇండోర్ స్టేడియం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

కాంగ్రెస్‌తోనే గిరిజనుల అభివృద్ధి

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే గిరిజనులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి చలమల కృష్ణారెడ్డి అన్నారు.శనివారం మండలంలోని తుంబాయి తండాకు చెందిన బీజేపీ గ్రామ సర్పంచ్ జరుపుల జగన్ కవిత,బీజేపీ నాయకులు కాట్రోత్ కిషన్,బీఆర్ఎస్ కు చెందిన 3వ వార్డు సభ్యులు లక్ష్మి బద్దు, బీజేపీ నాయకులు రాజు, జరుపుల శ్రీను, రాజు,మండల కమిటీ అధ్యక్షులు ఏపూరి సతీష్ సహకారంతో చలమల కృష్ణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారికి ఆయన కండువా కప్పి స్వాగతించి మాటాంలడాకె, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక గిరిజనుల చేతిలో ఉన్న అసైండ్, సీలింగ్,లావుని భూ పట్టాలను ధరణి పేరుతో ఎట్లాంటి ప్రభుత్వ పథకాలు అందకుండా చేసిందన్నారు. కేసీఆర్, మోడీల గారడీ మోసాలకు మరోసారి మోస పోవద్దన్నారు. ఈ కార్యక్రంలో సీనియర్ నాయకులు రాసమళ్ళ యాదయ్య, అక్బర్,జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,మాజీ ఎంపీపీ బుజ్జి నాను,చేరికల కమిటీ మండల కన్వీనర్ జింకల మారయ్య ,బిట్టు సత్య నారాయణ, చాపల నర్సింహా,గూడూరు వెంకట్ రెడ్డి,ఎర్ర వెంకటేష్,విరమళ్ళ స్వామి,జింకల శ్రీను, చిలివేరు నర్సిమ,జెల్ల మార్కొండేయ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిక్షరించడంలో ఏబీవీపీ ముందుంటుంది

నవతెలంగాణ-పెద్దవూర

రాష్ట్రంలోని విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు నక్కల జనారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సకాలంలో పాఠ్య పుస్తకాలు, స్కూలు యూనిఫామ్‌లు సకాలంలో అందించాలని కోరారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న దాదాపు 5300 కోట్ల స్కాలర్షిప్ల ,మరియు ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేసి ప్రభుత్వ విద్యా సంస్థలు చదువుకున్న, పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. 1949లో ప్రారంభమై న ప్పటినుంది ఏబీవీపీ తమ పని పెంచుకుంటూ, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటం చేస్తుందన్నారు.



రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా శేపూరి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చిట్యాల పట్టణానికి చెందిన మాజీ జెడ్పీటీసీ స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ శేపూరి రవీందర్‌ను శనివారం నియమించిన సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ తన మీద నమ్మకంతో నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమందర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



యూనిఫాం పంపిణీ

నవతెలంగాణ-డిండి

మండలంలోని ప్రతాప్ నగర్ గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మీతిరుపతి నాయక్ శనివారం యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నారోజు పవన్, ఉపాధ్యాయులు వీరబాబు, కేతావత్ బిచ్చాలు, జరుపుల శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-చందంపేట

మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ నేతృత్వంలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని చందంపేట తహసీల్దార్ దేవదాస్‌కు టీయూడబ్ల్యూయు 143 ఉమ్మడి చందంపేట మండల అధ్యక్షులు వాంకునావత్ సుభాష్‌నాయక్ శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఉమ్మడి చందంపేట మండలంలోని వివిధ పత్రికల్లో పని చేస్తున్న కొన్నేళ్లగా వివిధ సంస్థల్లో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలిని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జగదీష్, ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్‌గౌడ్, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టడం సబబు కాదు

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపల్‌కేంద్రంలోని ఐదో వార్డుకు చెందిన కామెండ్ల సువర్ణ ఇంటికి అడ్డంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం సబబు కాదని కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఎలిసోజు నరేశ్ తప్పుబట్టారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.బాధితురాలు సువర్ణ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం సబబుకాదన్నారు.వెంటనే సంబంధిత అధికారులు పరిశీలించి అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, ఎన్ఎస్‌యూ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్, పట్టణఅధ్యక్షులు పేరాల వీరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు చింతకాయల సుధాకర్,మధు,రాజేష్, కడారి మహేష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-నాంపల్లి

హుజూరాబాద్‌లో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్ ఒక ప్రోగ్రాంలో వీడియో తీస్తున్న సమయంలో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి రిపోర్టర్‌ను కిడ్నాప్ చేసి చిత్రహింసలకు గురిచేసి ముదిరాజ్ సంఘాలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ముదిరాజ్ సంఘంపై విరుచుక పడ్డాడని దానికి నిరసనగా శనివారం నాంపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్‌లో మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘాల వారందరికీ కౌశిక్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూల వెంకటయ్య, మేకల యాదగిరి, సింగారపు గిరి, ఆడెపు సత్యనారాయణ, పూల యాదగిరి, పూల చిన్న వెంకటయ్య, పూల రామచంద్రం, పూల శ్రీను, కామనబోయిన యాదగిరి, కామనబోయిన దామోదర్, పూల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : స్థానిక మున్సిపాల్ కేంద్రంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ముదిరాజ్ కులస్తులపైన అనుచిత వాక్యలకు నిరసనగా శనివారం చండూర్ ముదిరాజ్ సంఘము ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో ధర్నా నిర్వహించి కౌశిక్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కావాలి ఆంజనేయులు, కొరివి ఓంకారం, బొమ్మర గోని వెంకటేశ్వర్లు, కారింగు రామ్మూర్తి, గండూరి నగేష్, సంగెపు సురేష్, నక్క పోతు సురేష్, దొంతరగోని కస్తాల మాజీ సర్పంచ్ బొమ్మరగొని సైదులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : హుజురాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ముదిరాజ్ కులస్తులను అసభ్యంగా దూషించినందుకు నిరసనగా ఆలేరు బస్టాండ్ వద్ద ముదిరాజ్ కులస్తులు , కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ ఉపాధ్యక్షులు చెక్క వెంకటేశ్వర్లు ,జిల్లా మహిళా అధ్యక్షులు ఝాన్సీ, గడ్డం విజయలక్ష్మి ,బరిగే శ్రీనివాస్ , మెతుకు శ్రీధర్ ,ఏదుల రాజు,గాజుల బిక్షపతి , యాట రమేష్ , యాట గణేష్ , యాట నర్సింగరావు , గురజాగుంట రాజు,మెతుకు సురేష్, భూలక్ష్మి , కొమరమ్మ, భాగ్యమ్మ ,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : ముదిరాజ్ బిడ్డ బండి అజయ్ ని కులం పేరుతో దూషించడమే కాకుండా అతనిపై దాడి చేసి విచక్షణారహితంగా కొట్టినందుకు బీఆర్ఎస్ నాయకులు,ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని ప్రభుత్వం



చండూర్

వెంటనే అరెస్టు చేసి పదవీ నుంచి తొలగించాలని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కుక్కల నరసింహ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. బాధ్యతాయుత పదవిలో కొనసాగుతున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి విచక్షణను కోల్పోయి ముదిరాజ్ బిడ్డ పై దాడి చేయడం,కులం పేరుతో దూషించడం సరైనది కాదన్నారు.ఆయన వెంట పలువురు ముదిరాజ్ నాయకులు ఉన్నారు.

బొమ్మలరామారం: సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తూ పాడి కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మకు శనివారం మండల కేంద్రంలోని శవయాత్రతో ఊరేగింపు చేసి దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లబోయిన రవిశంకర్, రావుల బలరాం, బోనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, కూర వెంకటేష్, ఉపేందర్, దండు యాదగిరి, అమరేందర్, ప్రభాకర్, జంగయ్య, పిట్టల పాండు, కుక్కదూగు రామకృష్ణ, గోడుగు చంద్రమౌళి, బాల నరసింహ, కుమార్ పాల్గొన్నారు.

చౌటుప్పల్: ముదిరాజ్ సంఘం నాయకులు, ముదిరాజ్‌లపై, విలేకరి అజయ్‌పైన దాడిచేసి దుర్భాషలాడుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను శనివారం చౌటుప్పల్ మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పట్టణకేంద్రంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై దగ్ధంచేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు పాశం సంజయ్‌బాబు మాట్లాడారు. కౌశిక్‌రెడ్డి ముదిరాజ్‌లను అవహేళన చేస్తూ అసభ్య పదజాలంతో మాట్లాడడం యావత్తు ముదిరాజ్ జాతిని అవమానించడమేనన్నారు. కౌశిక్‌రెడ్డి ముదిరాజ్‌లందరికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జింకల కృష్ణ, కానుగుల శేఖర్, యాట రమేశ్, దేప శ్యామ్‌సుందర్, పాశం రవితేజ, ఎలమోని శ్రీకాంత్, కొరిమి శేఖర్, నీరుడు మురళి, శివ, నరేశ్, మల్లేశ్, శంకర్, విష్ణు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని కొల్లూరు గ్రామంలో ఆలేరు మండల బీజేపీప్రధాన కార్యదర్శి కటిక వెంకటేష్ కుమారుడు సాయి తేజ ఇటీవల ప్రమాదవశత్తు చెరువులో పడి మరణించగా వారి కుటుంబ సభ్యులను ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్ గౌడ్ శనివారం పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దూసరి రాఘవేంద్ర, బిజెపి ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి భాస్కర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కాన్రోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



హరి శంకర్‌గౌడ్ పరామర్శ

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు పట్టణ కేంద్రంలో ,సీనీయర్ పాత్రికేయులు చింతికింది వెంకటేశ్ తండ్రి, చింతకింది వాసుదేవు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారం బి.జె.పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జహంగీర్ , రాఘవేంద్ర , రాజు, మహేష్ , యాదగిరి గారు, కిషన్ , భాస్కర్, శంకర్,వెంకటేషం తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ -ఆలేరు టౌన్

ఇటీవల అనారోగ్యంతో మరణించిన 10 వ వార్డ్, ఎస్సీ కాలనీ వాసి ఇంజ మాతమ్మ , 3 వ వార్డ్ వాసి మచ్చ రామ్ నరసయ్య, లక్ష్మి లు మరియు 6 వ వార్డ్ వాసి వనం రాంబాబు వివిధ కారణాలతో మరణించగా శనివారం, మృతుల కుటుంబాలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో 50 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఎజాజ్, వల్లెపు ఉప్పయ్య, మల్లెల శ్రీకాంత్, కలకుంట్ల లోకేష్, ఎండి . బాబా, ఆంజనేయులు, కాసుల భాస్కర్, శ్రీను, రామస్వామి, సుధాకర్, కుమార్, క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.

గౌడ ఆత్మ భవన నిర్మాణ భూమి పూజకు తరలిరండి

నవతెలంగాణ-మర్రిగూడ

కోకాపేటలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా నేడు గౌడ ఆత్మ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి మర్రిగూడ మండలం నుండి గౌడ సంఘం నాయకులు,గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గౌడ సంఘం జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మోత్కూరు

తోటి మిత్రుని తల్లి మృతి చెందగా స్నేహితులు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. మోత్కూరు మండలం పనకబండ గ్రామానికి చెందిన పొన్నెబోయిన నగేష్ తల్లి రామనర్సమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో నగేష్ 2005-06 ఎస్ఎస్సీ బ్యాచ్ స్నేహితులు శనివారం రూ.22 వేల ఆర్థిక సాయంఅందజేశారు. నర్సమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మీ మారయ్య శనివారం రామనర్సమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మోత్కూరు, అడ్డగూడూరు మండలాల అధ్యక్షులు పోన్నెబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి గజ్జి మల్లేష్, సర్పంచ్ తిరుమలేష్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాంపాక నాగయ్య, రైతుబంధు మండల కోఆర్డినేటర్ కొండా సోంమల్లుతదితరులు పాల్గొన్నారు.

డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రయివేటు , కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాం పైన కఠిన చర్యలు తీసుకోవాలని గుర్తింపు లేకుండా నడిపిస్తున్న పాఠశాల యజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బోడ బుచ్చిబాబు కోరారు.శనివారం డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీఈఓకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ విభాగ్ కన్వీనర్ సామల సాయి, సాయిరాం, సాయికిరణ్, మధు, సంపత్, కరుణకర్, అనిల్, శివ, ప్రకాష్, కార్యకర్తలు పాల్గొన్నారు.